# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
గురువారం 11, జూన్ 2026 | 16 పేజీలు




## అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు

మ్యాపింగ్ పూర్తయిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి

16వ పేజీలో...




**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** అశ్వారావుపేటలో ప్రస్తుతం వందల కోట్ల నిధులతో నిర్మితమవుతున్న అనేక ప్రభుత్వ భవనాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్రాష్ట్ర నిబంధనలకు ఉల్లంఘించి మరీ గోదారి ఇసుక సరఫరా జరుగుతున్నది. ఇది భారీ కుంభకోణం. నిశిరాత్రిళ్ళు అటు పోలీస్, ఇటు రెవెన్యూ లు గాఢనిద్రలో జోగుతుండే వేళ ఈ దందా పేట్రేగిపోతున్నది.

# ఆంధ్రా గోదాట్లో తెలంగాణా..
# ఇసుక దందా

- ఇంజనీర్లే ఎపి ని మోసం చేస్తున్నారు
- వైద్యశాల భవన నిర్మాణంలో వాడిందేమిటో
- ఇద్దరు ఛోటా కాంగ్రెస్ లీడర్లదే ఇక్కడ రాజ్యం
- రూ.కోట్ల విలువైన శాండ్ దోపిడి
- అర్ధరాత్రి దాటాక అసలు భాగోతాలు
- ఊట్లపల్లి వద్ద జర్నలిస్ట్‌కి పట్టుబడ్డ టిప్పర్
- మరో భారీ ప్రాజెక్ట్‌కీ దొడిదారిన సరఫరా చేసేందుకు యత్నాలు
- అప్రూవ్డ్ రీచ్ నుంచి కాంట్రాక్టర్ల దొంగ బిల్లులు
- నియోజకవర్గ ప్రముఖుని పేరుచెబుతూ బెదిరింపులు
- అక్రమ రవాణాని అడ్డుకుంటామన్న తహాశీల్దార్

## అశ్వారావుపేట అభివృద్ధి పనులకు అంతర్రాష్ట్ర స్మగ్లింగ్

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఓ "పెద్ద" పేరు చెబుతూ.,ఆయనకే లక్షల మామూళ్ళంటూ ప్రచారం చేస్తూ అందర్నీ బెదిరిస్తూ రూ.కోట్ల విలువైన ఆంధ్రా ఇసుకని స్టేట్‌దాటించి మరీ తెచ్చి బరితెగిస్తున్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో ఇసుకని అక్కడి ప్రభుత్వం ఉచితంగానే అందిస్తున్న విషయం తెలియంది కాదు. ఈ వెసులుబాటుని ఆసరాగా చేసుకుని పట్టణానికి చెందిన ఓ ఇద్దరు కాంగ్రెస్ గల్లీ లీడర్లు నిలువునా దోచేసున్నారు. ఇది అంతరాష్ట్ర నియమాలకు పూర్తి విరుద్ధం. గోదారిలో ఇసుకని సేకరించేందుకు కేవలం ట్రాక్టర్లు, ఎడ్లబళ్ళను మాత్రమే అనుమతించాలని ఎపి సర్కార్ స్పష్టమైన నియమాన్ని పెట్టింది. కానీ అశ్వారావుపేటకు పొరుగునే ఆంధ్రాలోకి వచ్చిన కుక్కునూరు మండలంలోని ఓ రేవు నుంచి భారీ మిషన్లతో తవ్వేసి పెద్దపెద్ద ట్రక్కుల్లో ఇక్కడికి చీకట్లో సరఫరా చేస్తున్నారు.

రూ.30కోట్ల అంచనాలతో నిర్మాణంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనానికి ఇప్పటిదాకా ఇలాటి సరుకునే వినియోగించినట్లు ఆరోపణలున్నాయి. మండలానికి చెందిన ఓ సీనియర్ లీడర్‌కి ప్రధాన అనుచరుడిగా పేరుబడ్డ ఇద్దరు యువకులు ఈ దందాకి సారథ్యం వహిస్తున్నారట. ఇందులో నిజమెంతుందో ఆ రూ.30కోట్ల పనులకు ప్రభుత్వం చెల్లించే బిల్లుల్లోని "ఇసుక కాంపొనెంట్" పరిశీలిస్తే నిజాలు బయట పడతాయి. అంటే నిజంగా వీళ్ళు తెలంగాణా ప్రభుత్వ అనుమతి పొందిన మణుగూరు ప్రాంత ఇసుక రీచ్ (గోదావరి ఇసుక) నుంచే తెచ్చి ఉంటే.,విధిగా వీరి "ఎంబిల్లో ఆ బాపతు వేబిల్లులు, వగైరా ఆధారాలను" జతపరచి ఉండేవారనే వాదన ఉన్నది. ఇలాటిదేమీ జరగలేదని, ఇప్పటిదాకా పూర్తయిన 2వ పేజీలో...



16 లో..

## ప్రతి హామీని అమలు చేస్తున్నాం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు
- మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం
- పారిశుద్ధం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి
- స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి
- 3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు,



2వ పేజీలో...

## ఆదివాసీల ఆరోగ్యం అంటే అంత అలుసా!

- భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిని ముఖ్యమంత్రి స్వయంగా సందర్శించాలి
- పార్థివ దేహాన్ని భుజాలపై మోసిన స్పందించని మంత్రులు
- సిబ్బంది కొరతతో నిర్వీర్యం అయిపోతున్న ప్రభుత్వ వైద్యం
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.....!
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నీ సందర్శించిన సిపిఐ(ఎం) బృందం
- రోగులతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర కార్యదర్శి

భద్రాచలం, ప్రభాతవార్త

ఆదివాసి ప్రజల ఆరోగ్యం అంటే ప్రభుత్వానికి ఇంత అలుసు ఎందుకని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రశ్నించారు. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఒక్కసారి ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి సందర్శించి ఇక్కడ అందుతున్న వైద్యాన్ని పరిశీలించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు కార్యదర్శి వర్గ సభ్యులు బండారి కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తదితరుల బృందం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి పలువురు రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఇంచార్జ్ సూపర్ ఇండియన్స్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

**ఐదుగురు నిందితుల అరెస్ట్, రూ.9.90 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

*భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :*

భద్రాచలంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. మూడు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న 13.600 కేజీల ఎండు గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి మూడు బైక్లు, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన మొత్తం సొత్తు విలువ



సుమారు రూ.9,90,000 ఉంటుందని అంచనా వేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్లు జి.గణేష్, కె.తిరుపతిల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్. శ్రీహరిరావు తన సిబ్బందితో కలిసి బుధవారం కూనవరంభద్రాచలం రోడ్డులోని ఇసుక రీచ్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన మూడు వాహనాలను ఆపి తనిఖీ చేయగా గంజాయి గుట్టు రట్టయింది.

మొదటి వాహనం (కేటీఎమ్ డుక్ ఏపీ 40 కే 7290): ఈ బైక్ను తనిఖీ చేయగా 08.300 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. దీన్ని సీలేరు నుంచి కర్నూలు జిల్లాకు తరలిస్తున్న కర్నూలు జిల్లా మునగాలపాడుకు చెందిన షేక్ అజ్మతుల్లా (ఏ1), గంగాధర్ చౌహాన్ (ఏ2)లను అధికారులు అరెస్ట్ చేశారు.

రెండవ వాహనం (హీరో డెస్టిని 125 నెంబర్ ప్లేట్ లేదు): ఈ స్కూటర్లో 02.200 కేజీల గంజాయి దొరికింది. దీన్ని సీలేరు నుంచి నల్గొండకు తరలిస్తున్న నల్గొండ జిల్లా తుంగతుర్తికి చెందిన బొంకూరి లోకేశ్ (ఏ3), పొనగళ్ళుకు చెందిన కోడదల అజయ్ కుమార్ (ఏ4)లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

మూడవ వాహనం (యమహా ఎఫ్ జెడ్ఎస్ ఓడి30 జి5680): ఈ బైక్పై 03.100 కేజీల గంజాయిని ఒడిశా నుంచి హైదరాబాద్కు తరలిస్తుండగా పట్టుబడింది. నిందితుడిని ఒడిశా మల్కనగిరికి చెందిన నిమాచంద్ అధికారి (ఏ5)గా గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న 13.600 కేజీల గంజాయి, మూడు వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్కు అప్పగించారు. ఈ దాడిలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పి. రాజు, రమేశ్ బాబు, వెంకన్న, ప్రసన్నకుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మత్తు పదార్థాలపై సమాచారమివ్వండి:**

ఎస్ఐ శ్రీహరిరావు జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా లేదా విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ శ్రీహరిరావు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

## గుట్ట లక్ష్మీపురంలో పేకాట స్థావరంపై టాస్క్ఫోర్స్ దాడి

**ఆరుగురు అదుపులో.. నగదు, సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలంలోని గుట్ట లక్ష్మీపురం గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై కొత్తగూడెం టాస్క్ఫోర్స్ పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. పక్కా సమాచారంతో చేపట్టిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న పలువురిని గుర్తించిన పోలీసులు, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మెడ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, ఘటన స్థలం నుండి రూ.12,480 నగదు, ఐదు సెల్ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాడి సమయంలో అక్కడ ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులతో పాటు అదుపులోకి తీసుకున్న వ్యక్తులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్కు అప్పగించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ జూద కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పేకాట వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దెబ్బతీస్తాయని, యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనతో గుట్ట లక్ష్మీపురం పరిసర ప్రాంతాల్లో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు మరింత దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు..

*చంద్రుగొండ,ప్రభాతవార్త*

మండల పరిధిలోని కరిశెలబోడ్ తండా కు చెందిన వివాహిత అదృశ్యంపై కేసు నమోదైనట్లు చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. బుధవారం పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చంద్రుగొండ మండలం వెంకటాయ తండ పంచాయతీ కరిశెలబోడ్ తండాకు చెందిన గుగులోతు రోజా అనే వివాహిత ఈనెల 8వ తేది నుంచి కనిపించకుండా పోయింది. దీంతో కంగారు పడిన భర్త గుగులోతు రాములు వారి కుటుంబ సభ్యులు, అన్నిచోట్ల గాలించారు. అయినా ఆమె ఆచూకీ ఎక్కడ కనిపించకపోవడంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తప్పిపోయిన మహిళా ఆచూకి తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## సిపిఐ సభ్యురాలు యంగల సత్యవేద మృతి

*బోనకల్, ప్రభాతవార్త :*

మండలంలోని కలకోట గ్రామానికి మత్స్యశాఖ సొసైటీ మాజీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు యంగల యేలేషు సతీమణి, సిపిఐ సభ్యురాలు యంగల సత్యవేద(73) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతదేహాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగల వెంకటమ్మ, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్లు పార్టీ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలికి నలుగురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించి వారిలో సిపిఐ నాయకులు యంగల కేరి, వార్డు సభ్యులు యంగల కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు తోటపల్లి దావీదు, బిఆర్ఎస్ నాయకులు ఇటికాల శ్రీనివాసరావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్కె అబ్బాస్మియా, మాజీ ఎంపిటీసీ మాతంగి సామ్రాజ్యం తదితరులున్నారు.

## మైనర్ బాలిక అదృశ్యం.....

**కేసు నమోదు చేసిన పోలీసులు**

*చంద్రుగొండ ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక అదృశ్యమైన ఘటనపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. ఫిర్యాదుదారు బాలిక తండ్రి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం న ఉదయం తాను మరియు తన భార్య కూలీ



పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఉన్న తన కుమార్తె కనిపించలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల వద్ద మరియు ఇతర ప్రాంతాలలో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బాలిక వివరాలు:వయస్సు : 16 సంవత్సరాలుఎత్తు : సుమారు 5.5 అడుగులురంగు : నలుపుదుస్తులు : ఎరుపు రంగు పంజాబీ డ్రెస్, నలుపు రంగు చున్నీఈ మేరకు చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. బాలిక ఎక్కడైనా కనిపించినా లేదా ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా చంద్రుగొండ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో బాలికను త్వరగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నా ము స్థానిక పోలీసులు తెలిపారు




## పాల్వంచలో ఘోర రోడ్డు ప్రమాదం..

**మూడేళ్ల చిన్నారి మృతి.**

*పాల్వంచ టౌన్,జూన్ 10,ప్రభాత వార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై ఆగి ఉన్న లారీలను ఓ కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న మూడేళ్ల



చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే వారిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి గురైన వారు ఖమ్మం జిల్లా మధిరకు చెందిన వైద్యులుగా ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. వీరు మధిర నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.

**ఇద్దరు యువకులు మృతి.**

*పినపాక,ప్రభాత వార్త,జూన్ 10*

మండల పరిధిలోని ఐలాపురం బ్రిడ్జి సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు టిప్పర్ లారీని ఢీకొన్నారు. ఈ





ప్రమాదంలో మణుగూరు సమీపంలోని కమలాపురం గ్రామానికి చెందిన దర్రాజు కిషోర్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ప్రశాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ప్రశాంతిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొన్న మోటార్ సైకిల్

**మృతి చెందిన కామేపల్లి కూరగాయల వ్యాపారి షేక్ మోహిన్ పాషా**

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**కామేపల్లి లో విషాదం పాషా మృతికి సంతాప సూచికంగా ర్యాలీ నిర్వహించిన ఆటో డ్రైవర్లు**

*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

అదుపుతప్పి మోటార్ సైకిల్ కరెంటు స్తంభాన్ని ఢీకొని సమీపంలోని పొలంలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ఊట్కూరు శివారులో బుధవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఎస్సై పి.శ్రీకాంత్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. కామేపల్లి గ్రామానికి చెందిన కూరగాయల వ్యాపారి, ఆటో డ్రైవర్ షేక్ మోహిన్ పాషా (47 ) ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయలుదేరి ఇల్లందు వెళ్లి మరల తిరిగి ఇంటికి వస్తుండగా ఊట్కూరు గ్రామ శివారులో మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభానికి ఢీ కొని పొలంలో పడి మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య షేక్ మై బూబి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కాగా కూరగాయల వ్యాపారి పాషా మృతి పట్ల



గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ పాషా మృతికి సంతాప సూచికంగా ఆటో డ్రైవర్లు మొండ్రు పుల్లయ్య ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పాషా మృతి తీరనిలోటని, వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు పేర్కొన్నారు.

# భద్రాచలం ఏటీఓగా మీనాక్షి బాధ్యతల స్వీకరణ

**- ఘనంగా సన్మానించిన ఆల్ పెన్షనర్స్**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :భద్రాచలం సబ్ ట్రెజరీ ఆఫీస్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ ( ఏటీవో)గా మీనాక్షి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏటీఓగా విధులు నిర్వర్తించిన విష్ణు రావు ఇటీవల పదవీ విరమణ పొందారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం ఇంచార్జ్ డి టి ఓ మరియు కొత్తగూడెం ఏటీఓగా సేవలు అందిస్తున్న మీనాక్షిని భద్రాచలం ఏటీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మీనాక్షిని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లిన కమిటీ సభ్యులు, ఎస్టీఓ సుభద్రతో కలిసి నూతన ఏటీఓకు పుష్పగుచ్చం అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి, కార్యాలయానికి వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు నూతన ఏటీఓ హయాంలో మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఐ.వి. సత్యనారాయణమూర్తి, కార్యదర్శి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, సంఘ నాయకులు రామరాజు, కన్నయ్య లాల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సబ్ ట్రెజరీ ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, గౌరి, ఆఫీస్ సబార్డినేట్ రంజాన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.






# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి విఘాతం

**- కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్**

**- సర్పంచ్, ఉప సర్పంచ్ మందా నాగరాజు, గుండె వెంకన్న**



బూర్గంపహాడ్, జూన్ 10, ప్రభాతవార్త:

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ తీవ్రంగా ఖండించారు. బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, ఇది కేవలం సాంకేతిక లోపం పేరుతో తీసుకున్న నిర్ణయం కాదని భజన సతీష్ ఆరోపించారు. అఫిడవిట్‌లో కేసు ప్రస్తావన లేకపోవడాన్ని కారణంగా చూపి నామినేషన్‌ను తిరస్కరించారని, అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థికి సవరణ చేసుకునే అవకాశం కల్పించాల్సి ఉండగా ఉద్దేశపూర్వకంగానే ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు.రాజ్యసభలో తెలంగాణ తరఫున బలమైన స్వరం వినిపించే నాయకురాలిగా మీనాక్షి నటరాజన్ ఎదుగుతుండటాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే ఆమె నామినేషన్‌ను అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని భజన సతీష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాల్సిన సమయంలో ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థపై అనుమానాలు కలిగిస్తున్నాయని వ్యాఖ్యానించారు.ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తుందని, ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, హక్కులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా వినిపించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపాటి సాంకేతిక కారణాలను చూపి నామినేషన్‌ను తిరస్కరించడం దురదృష్టకరమని, తెలంగాణ ప్రజల తరఫున బలంగా మాట్లాడగల నాయకత్వాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ప్రజలు సహించరని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు.ఉప సర్పంచ్ గుండె వెంకన్న మాట్లాడుతూ, నామినేషన్ తిరస్కరణ ఘటన ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాల్సిన సమయంలో సవరణకు అవకాశం ఇవ్వకుండా తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, ప్రజల తీర్పే అంతిమమని అన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల హరీష్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ 4399 రోజుల పాలన మైలురాయి సంబురాలు

**- శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బీజేపీ ప్రత్యేక పూజలు**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి వరుసగా 4399 రోజుల పాటు నిరంతరాయంగా సేవలందించి, అత్యంత సుదీర్ఘకాలం పాలించిన ప్రజాస్వామ్య ప్రధానిగా చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారని, ఈ సందర్భంగా సంబరాలు నిర్వహించినట్లు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు తెలియజేశారు. ముందుగా పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్యానంతర భారత రాజకీయ చరిత్రలో నరేంద్ర మోదీ పాలన ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు. 2014లో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదంతో దేశాన్ని అభివృద్ధి పథంలో మోదీ ముందుకు నడిపిస్తున్నారని స్పష్టం చేశారు. సంక్షేమ రంగంలో విప్లవాత్మక మార్పులు చేశారని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పంతో శ్రమిస్తున్న ప్రధాని మోదీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, సీనియర్ నాయకులు కరిదేటి రామచంద్రమూర్తి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, జిల్లా సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, బోడ సత్యనారాయణ, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, పీసీ కేశవ్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బయ్య, జీవాతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గిరిజన సాంప్రదాయాలు కాపాడుకోవాలి

**- పైడిగూడెం జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న ఇర్పలింగో-ఇందలగంగో జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య బుధవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆదివాసీ ప్రజలు జాతరకు వచ్చిన పొదెం వీరయ్య ను సాంప్రదాయబద్ధంగా మేళతాళాలు పూర్ణకుంభ స్వాగతంతో ఘన స్వాగతం పలికారు అనంతరం జాతరలో పాల్గొని దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు ఈ సందర్భంగా శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీకలని పేర్కొన్నారు ప్రకృతిని ఆరాధిస్తూ అడవులను సంరక్షిస్తూ జీవించే గిరిజనుల జీవన విధానం సమాజానికి ఆదర్శమని అన్నారువనదేవతల పట్ల గిరిజనులు చూపించే భక్తి ప్రకృతి పట్ల వారి గౌరవ భావం పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ తమ సంప్రదాయాలను సంస్కృతిని కాపాడుకుంటూ ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కణితి సమ్మయ్య సీనియర్ నాయకులు మోటుపల్లి నటరాజ స్వామి తమ్మళ్ల వెంకటేశ్వర్లు వాసిరెడ్డి సాంబశివరావు కొలపూడి వరుణ్ సర్పంచులు కంగాల వెంకటేష్ మడకం సారక్క తెల్లం రమేష్ మట్టా లింగమూర్తి జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి**

**- అంజుపాక గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలం అంజుపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రగతి ప్రణాళిక ప్రజాపాలన గ్రామసభ స్థానిక సర్పంచ్ కొమరం శాంతమ్మ అధ్యక్షతన బుధవారం జరిగింది ఈ గ్రామ సభలో ఎంపీడీవో వివేకారాం పాల్గొని మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఓటర్ల మ్యాపింగ్ ప్రజలందరూ సహకరించాలని తాగునీరు విద్య వైద్యం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని మైనరు యువకులకుద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని ప్రతి ఒక్కరు లైసెన్స ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మరియు ఉన్నతమైన చదువులు చదువుకోవాలని రోడ్డు భద్రత గురించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ నితిన్ వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ బాలాజీ జెపిఒ చంద్రరావు పాఠశాల హెచ్ఎం మంగవేణీ పంచాయతీ కార్యదర్శి సంధ్య వార్డు సభ్యులు కొమరం చంటి వినోద్ బాబు పుష్పవతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డీఅడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డీఎస్పీ అరుణ్

**భద్రాచలం,ప్రభాతవార్త :**
భద్రాచలం డివిజన్ డీఎస్పీ అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి బుధవారం భద్రాచలంలోని స్థానిక డీఅడిక్షన్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీ ణించడమే కాకుండా, కుటుంబ జీవితం ముక్కలవుతుందని మరియు సమాజంలో గౌరవం పోతుందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసంతో సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీ అడిక్షన్ సెంటర్ ప్రాంగణంలో డీఎస్పీ , సీఐ తమ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది, డీఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్‌తో పొదెం వీరయ్య భేటీ

**- భద్రాచలం సమస్యలపై వినతి**

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ తో సమావేశమయ్యారు. భద్రాచలం నియోజకవర్గంలోని పలు కీలక ప్రజా సమస్యలపై ఆయన కలెక్టర్‌తో విస్తృతంగా చర్చించి, వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం ముందే భద్రాచలం – వాజేడు ప్రధాన రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం పట్టణానికి ఏర్పడే వరద ముప్పుపై ప్రభుత్వం పంపిన నివేదికలను అత్యవసరంగా ఫాలోఅప్ చేయాలని, తాలిపేరు ప్రాజెక్టు, కాలువల మరమ్మతులు పూర్తి చేసి, రానున్న వ్యవసాయ సీజన్‌కు రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రజలకు కేంద్రమైన భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది కొరతను తీర్చడానికి డిప్యూటేషన్‌పై అదనపు సిబ్బందిని నియమించాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గోదావరి కరకట్ట స్లూయిజ్‌లు, అదనపు మోటార్ల ఏర్పాటుపై ముందస్తు చర్యలు చేపట్టాలని, దుమ్ముగూడెం మండలంలో మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ జాప్యాన్ని నివారించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. పొదెం వీరయ్య లేవనెత్తిన అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.



# తుదిశ్వాస వరకు ప్రజలకోసం పోరాడిన ఆదర్శ ప్రజా నాయకుడు కన్నయ్య

**- వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం మృతదేహాన్ని దానం చేయడం ఆదర్శవంతమైన నిర్ణయం**

**- మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం గొప్ప విషయం**

**- ఆయన మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, చర్ల ప్రాంత ప్రజలకు తీరని లోటు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**చర్ల ,జున్ 10, ( ప్రభాతవార్త ):**
మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనల కోసం, సమాజ హితం కోసం సిపిఎం సీనియర్ నాయకులు మచ్చా కన్నయ్య మృతదేహాన్ని దానం చేయడం అత్యంత సాహసోపేతమైన, ఆదర్శవంతమైన నిర్ణయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వరరావు తండ్రి, సిపిఎం సీనియర్ నాయకులు మచ్చా కన్నయ్య (78) ఇటీవల మృతిచెందారు. బుధవారం చర్లలోని మచ్చా నివాసాన్ని సందర్శించిన ఆయన, కన్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన గాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నయ్య జీవితాంతం ప్రజా సేవకే అంకితమయ్యారని, మరణానంతరం కూడా తన దేహాన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కోసం మెడికల్ కళాశాలకు అప్పగించేలా చేయడం వారి కుటుంబ ఉన్నత సంస్కారానికి నిదర్శనమన్నారు. చర్ల ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని, ఆయన మృతి ఉద్యమానికి తీరని లోటని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో మైనార్టీ సంఘాల నాయకులు నయీమ్ ఖురేషి, సిపిఐ నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, తాతాజీ, కన్నయ్య కుమారులు మచ్చా వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**- సమితి సింగారంలో ప్రజాపాలన గ్రామసభలో**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:**
మణుగూరు మండలంలోని సమిత సింగారం గ్రామంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక్తలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్మాదిని ఉరితీయాలి

**- ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కావద్దు**

**- మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 10:**
ఖమ్మం పట్టణంలో చిన్నారిపై జరిగిన అత్యాచారం అత్యంత దారుణమని ఈ సంఘటనకు బాధ్యులైన గౌస్ పాషాను వెంటనే ఉరితీయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. చిన్నారిపై జరిగిన అత్యాచారం అత్యంత దారుణమని, సభ్య సమాజం తలదించుకునేటట్లుగా ఈ ఘటన కు పాల్పడి చిన్నారుల పట్ల అత్యంత పాషవికంగా వ్యవహరించిన ఈ ఉన్మాదికి తక్షణమే ఉరిశిక్ష విధించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుర్మార్గులకు కఠిన శిక్షలు విధించాలని, ఆ విధంగా న్యాయ నిపుణులు ఈ దుర్మార్గ ఘటనపై చిన్నారి కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు. ఈ ఉన్మాదిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే ఉవ్వెత్తున ఉద్యమం నిర్మిస్తామని, చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు

# భద్రాచలంలో బైక్ దొంగల ముఠా అరెస్ట్

**- 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు**

**- 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం**

**- బైకులు ఇచ్చి ఒడిశాలో గంజాయి కొనుగోలు చేస్తున్న ముఠా**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో చోరీకి గురైన బైక్ కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా కేవలం 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. అంతర్ జిల్లా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వారికి రిమాండ్ విధించింది.



**– పోలీసుల కథనం ప్రకారం..**

ఈ నెల 8వ తేదీన భద్రాచలం పట్టణంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనంపై కేసు నమోదైంది. భద్రాచలం డీఎస్పీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్, తన సిబ్బందితో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టణంలోని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారాన్ని సేకరించి దొంగల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం (జూన్ 9) రాత్రి భద్రాచలం శివార్లలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ వద్ద ఎస్ఐ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు దొంగతనాల భాగోతం వెలుగుచూసింది.

**– జల్సాల కోసం దొంగతనాలు.. ఒడిశా గంజాయితో లింక్!**

అరెస్ట్ అయిన నలుగురు నిందితులు నల్గొండ ప్రాంతానికి చెందిన వారని పోలీసులు గుర్తించారు. జల్సాలకు అలవాటు పడిన వీరు సులభంగా డబ్బు సంపాదించేందుకు బైక్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నారు. గతంలో వీరు హైదరాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో పలు మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు విచారణలో అంగీకరించారు. నిందితులు దొంగతనం చేసిన మోటార్ సైకిళ్లను నేరుగా ఒడిశా సరిహద్దులకు తరలించేవారు. అక్కడ ఉండే గంజాయి వ్యాపారులకు ఈ బైకులను అప్పగించి, వాటికి బదులుగా గంజాయిని తీసుకునేవారు. ఆ గంజాయిని తిరిగి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ సొమ్ము చేసుకునేవారు. ఈ క్రమంలోనే దొంగిలించిన నాలుగు బైకులతో ఒడిశా వెళ్లి గంజాయి తీసుకురావడానికి భద్రాచలం మీదుగా వెళ్తుండగా చిక్కినట్లు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదైన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుని, బైకులను రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన భద్రాచలం టౌన్ ఎస్ఐ పి. శ్యాం ప్రసాద్‌ను, సిఐ నాగరాజు, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అరుణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. వాహనదారులు తమ మోటార్ సైకిళ్లను సురక్షి తమైన ప్రదేశాలలో మాత్రమే పార్క్ చేయాలని, హ్యాండిల్ లాక్‌లు తప్పనిసరిగా వేసుకోవాలని కోరారు. పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## అండగా నిలిచినా స్నేహితులు...



**కొత్తగూడెం టౌన్, జూన్ 10 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ రామచంద్ర పాఠశాల 10వ తరగతి (1994-95 బ్యాచ్) విద్యార్థుల్లో ఒకరైన పంది శివకుమార్ ఆకస్మిక మరణంతో తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శివకుమార్ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో బ్యాచ్‌కు చెందిన మిత్రులు కలిసి రూ.1,02,000 నగదును సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత కొంతకాలంగా శివకుమార్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం భారీగా ఖర్చు చేసినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండటంతో వారి విద్యాభ్యాసం, ఇతర అవసరాలకు ఈ సహాయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గాజుల రాజం బస్తీలోని శివకుమార్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ గద్దం శాంతి ప్రియ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దం సతీష్ కుమార్, యెర్రా లింగేష్, వేణు, తోట రమేష్, జక్కుల విజయ్, ఆలూరి మురళి, బొబ్బల వెంకట్, అక్బర్, జి. రాంచందర్, మంగ రాంచందర్, అచ్చి నాగరాజు, కంచర్ల సతీష్, పప్పు సురేష్, శివ, ముంతాజ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల కోరల్లో చిరతనాల చెరువు..

**- 41 ఎకరాల నుంచి 6 ఎకరాలకు కుదింపు!**

**పాల్వంచ టౌన్, జూన్ 10, ప్రభాతవార్త :**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పుల్లాయిగూడెం గ్రామం యానంబైల్ రెవెన్యూ పరిధిలో ఉన్న ఉప్పలకుంట (చిరతనాల) చెరువు ఆక్రమణల బారినపడి అస్తిత్వాన్ని కోల్పోతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు 41 ఎకరాల విస్తీర్ణంలో గ్రామానికి జీవనాడిగా నిలిచిన ఈ చెరువు ప్రస్తుతం కేవలం 6 ఎకరాలకు మాత్రమే పరిమితమైందని వారు చెబుతున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం చెరువు శిఖం భూములను కొందరు వ్యక్తులు దశలవారీగా ఆక్రమించుకుని మట్టి నింపి వ్యవసాయ భూములుగా మార్చుకున్నారు.ఇప్పటికే పలువురు ఆక్రమణదారులు చెరువు భూముల్లో పామాయిల్ తోటలు సాగు చేస్తుండగా, అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడంతో మరింత మంది అదే బాట పట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తాజాగా మంగళవారం రాత్రి వేళల్లో జేసీబీల సహాయంతో చెరువు ప్రాంతంలో మట్టి నింపి భూమిని చదును చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే రాత్రివేళల్లో పనులు నిర్వహించారనే అనుమానాలున్నాయని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.ప్రజా జలవనరులలో బహిరంగంగా పనులు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది.చిన్నచిన్న భూ వివాదాల విషయంలో వెంటనే స్పందించే అధికారులు చెరువు ఆక్రమణల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. ఒకప్పుడు 41 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు ప్రస్తుతం 6 ఎకరాలకు కుదించబడిందంటే మిగిలిన 35 ఎకరాల భూమి ఏమైందని వారు నిలదీస్తున్నారు.ఇది ఒక్కరోజులో జరిగిన వ్యవహారం కాదని,ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆక్రమణల ఫలితమేనని పేర్కొంటున్నారు.ప్రభుత్వ రికార్డుల్లో చెరువుగా నమోదైన భూమిని ఆక్రమించి పామాయిల్ సాగు చేయడం,మట్టి నింపివేయడం, భూమిని చదును చేయడం వంటి చర్యలు కొనసాగుతున్నా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ అండదండలు ఉన్నాయా,లేక కొందరి ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.చెరువులు గ్రామీణ వ్యవసాయానికి, భూగర్భ జలాల పెరుగుదలకు కీలకమని రైతులు గుర్తుచేస్తున్నారు. వర్షపు నీటిని నిల్వ చేసి సాగునీటి అవసరాలను తీర్చే చెరువులు ఆక్రమణలకు గురైతే భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలు మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఉప్పలకుంట (చిరతనాల) చెరువు అసలు విస్తీర్ణాన్ని గుర్తిస్తూ రెవెన్యూ,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సమగ్ర సర్వే నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.చెరువు భూములను ఆక్రమించి పామాయిల్ తోటలు సాగు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,రాత్రివేళ మట్టి నింపివేతకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును పరిరక్షించేందుకు చర్యలు తీసుకోకపోతే "ఉప్పలకుంట (చిరతనాల) చెరువు" అనే పేరు మాత్రమే మిగిలి,చెరువు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.




## కాంగ్రెస్ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్,జూన్ 10,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు,డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక99 కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాకు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ది పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి,పట్టణ పోలీస్ ఎస్సై నాగరాజు,కార్పొరేషన్ పాల్వంచ మేనేజర్ ఎల్.వి. సత్యనారాయణ, వార్డు అధికారి దామెర్ల నరేష్,స్పెషల్ ఆఫీసర్ జోష్న,మాజీ జెడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్యయ్య,కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, సయ్యద్ యాకుబ్,ఎస్కే ఖాజా మియా,బొందిల శేషగిరి,బూసి శ్రీనివాస్,వి.సుబ్రహ్మణ్యం,లక్ష్మణ్, మాచవరపు అప్పారావు, ధర్మరాజుల రమేష్, పాశం నరసింహారావు, కార్పొరేషన్ సిబ్బంది బొందిల రాంబాబు, గంగుల త్రిదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికే గ్రామ సభలు...

**- కలెక్టర్ అంకిత్ గ్రామాల్లో సమస్యలను పరిష్కారించాలి**

**- పంటల వైవిధ్యీకరణకు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి**

**- గ్రామాల అభివృద్ధికి కృషి ఇందిరమ్మ ఇళ్ళులు పారదర్శకంగా ఇవ్వాలని విజ్ఞప్తులు**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 10, (ప్రభాతవార్త):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణలో భాగంగా ప్రత్యక్షంగా ప్రజలతో జరుగుతున్న గ్రామసభలుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమోతోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలో అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, తొట్టిపంపు గ్రామపంచాయితీల్లో గ్రామసభలు బుధవారం జరిగాయి.అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మి ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు పలు శాఖల అధికారులు హాజరైయ్యారు. కలెక్టర్ అంకిత్ ప్రత్యేకంగా గ్రామసభకు విచ్చేశారు.గ్రామసభ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వం రెండో విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను నిరుపేదలకు పారదర్శకంగా అధికారులు కేటాయించాలని.సభలో పాల్గొన్న స్థానిక గ్రామస్తులు కలెక్టర్కు విజ్ఞప్తులు చేశారు.ఇందిరమ్మ ఇళ్ళు విషయంలో అర్హత కలిగిన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రజా సమస్యలను తీర్మానం రూపంలో అధికారులు నివేదికలు అందించి. పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమైనతరుణంలో



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు.ఆరోగ్య రక్షణ చర్యలను అధికారులు చేపట్టించాలన్నారు. వర్షపాతం, ఉష్ణోగ్రతల స్థితిగతులతో ఏర్పడనున్న ఎల్నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల సూచనలను అన్నదాతలు పాటించాలన్నారు.ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించి.లాభసాటి ఆదాయాన్ని పొందాలని కోరారు.గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.గ్రామసభలో ఎంపిడిఒ ఎస్వీ సత్యనారాయణ,తహశీల్దార్ బి స్వర్ణ,అగ్రికల్చర్ ఆఫీసర్ అనూష, పంచాయతీరాజ్ శాఖ ఏఈ తస్నీరు శ్రీనివాసరావు, టీజీఎస్పీడీసీఎల్ ఏఈ సాయి తరుణ్, హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి, పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పిఆర్ సిని వెంటనే ప్రకటించాలి

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగారాంబాబు**

**ఆళ్లపల్లి 10 జూన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పిఆర్ సిని వెంటనే ప్రకటించాలని టిపి టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగారాంబాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో బుధవారం వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు జీవన వ్యయం కారణంగా ఉపాధ్యాయులు ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ఉద్యోగుల సంక్షేమం వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలంటే ప్రభుత్వం పి ఆర్ సి ని ఆలస్యం చేయకుండా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న డి ఏ బకాయిలను విడుదల చేయాలని ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాభివృద్ధికి రాష్ట్ర పురోగతికి ఉపాధ్యాయ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారికి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే పిఆర్ సి ప్రకటించే విషయంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## కొత్త రైలు కట్ట నిర్మాణం డిజైన్ మార్చాలి..

**- తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మోటమర్రి బాధిత రైతులు**



**బోనకల్, ప్రభాతవార్త:** మోటమర్రి వద్ద రైల్వే అధికారులు సర్వే చేసి డిజైన్ చేసిన దానిని మార్చివేయాలని మోటమర్రి గ్రామానికి చెందిన పదిమంది బాధిత రైతులు గురువారం తహసిల్దారును కలిసి వినతి పత్రం అందజేశారు ప్రధానంగా మొదట డిజైన్ చేసిన ప్రకారం అయితే రైతులకు చెందిన 25 ఎకరాల భూమి మాత్రమే పోతుందని గ్రామానికి చెందిన కొందరు రైల్వే అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి డిజైన్ ను మార్పించడం వల్ల ఎక్కువ మంది రైతులకు చెందిన 60 ఎకరాల భూమి రైల్వే కిందకు వెళ్ళిపోతుందని బాగా పంటలు పండే విలువైన భూమి రైలు కట్ట కింద పోవటంతో తామంతా తీవ్రంగా నష్టపోనున్నామని బాధిత రైతులు తెలిపారు రెండోసారి చేసిన డిజైన్లు తాము అంగీకరించడం లేదని ఆందోళన చేపట్టగా రైల్వే అధికారులు జిల్లా రెవిన్యూ అధికారులు మీరు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సలహా ఇచ్చారని వారి సూచన ప్రకారమే జనవరి 9వ తారీకు 2026 సంవత్సరం తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు తమ ఫిర్యాదును పై అధికారులకు పంపించలేదని దీంతో తమంత నష్టపోనున్నామని బాధిత రైతులు వాపోయారు ఎట్టి పరిస్థితుల్లోనూ రైలు కట్ట నిర్మాణం జరగనివ్వమని తమకు న్యాయం జరిగే వరకూ అన్ని రకాలుగా అడ్డుకుంటామని న్యాయస్థానానికి సైతం వెళ్తామని ఇప్పటికైనా పత్రికల ద్వారానైనా తమ గోడును జిల్లా అధికారులు రైల్వే అధికారులు పరిగణలోకి రైల్వే అధికారులకు జిల్లా అధికారులకుతీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు రైతుల గోడు విన్న తహసిల్దార్ ఈ విషయంలో తానేమీ చేయలేనని సమాచారాన్ని రైల్వే అధికారులకు జిల్లా అధికారులకు మీరే ఫిర్యాదు చేసుకోండని సలహా ఇచ్చారు తొలుత వినతి పత్రాన్ని సైతం తీసుకోవటానికి అంగీకరించని తాసిల్దార్ బాధిత రైతుల ఒత్తిడి మేరకు వినతి పత్రం స్వీకరించారు ఈ కార్యక్రమంలో బాధ్యత రైతులు బోజడ్ల బసవయ్య వంగాల నాగేశ్వరరావు మరియు పుల్లారావు తాళ్లూరి మధుసూదన్ రావు బండారు హనుమంతరావు వల్లవి కొండలరావు తాళ్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి సరిత**

ముదిగొండ ప్రభాతవార్త జూన్ 10 :



రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి (తివీ) సరిత హెచ్చరించారు. మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ను ఆమె పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాల నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ విక్రేతలు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, దుకాణంలోని నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మార్కెట్లో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు

**- సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలో చైర్ పర్సన్**

మధిర జూన్ 10 ప్రభాతవార్త:



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మున్సిపాలిటీ లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామంలో రూ 40 లక్షల అంచనా తో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు అవసరమై హామీగానే మిగిలిపోయిన ఈరహదారి నిర్మాణానికి డిప్యూటీ సీఎం పట్టణ అభివృద్ధి ప్రత్యేక నిధులను కేటాయించడంతో ఈ పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనాధని కుమార్, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, కరివేద సుధాకర్, ఈది అనిల్, టౌన్అధ్యక్షుడుతలుపుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, సామినేని రామనాధం, బోడేపూడి గోపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండాలి

**- అవగాహన కార్యక్రమంలో సిఐ రమేష్**

మధిర జూన్ 10 ప్రభాతవార్త :

సమాజంలో యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మధిర పట్టణ సిఐ దోమల రమేష్ ఈగల్ టీం ఎస్సై రవి ప్రసాద్ కోరారు. బుధవారం మధిర పట్టణంలోని షేర్ చేయూత మత్తు పదార్థాల పునరావాస కేంద్రంలో ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మొక్కలను నాటారు. సీఐ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తుంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసినట్లయితే వెంటనే ఈగల్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ యెన్నం కోటేశ్వరరావు, దోర్నాల రవి, కృష్ణ, షేర్ సంస్థ సిబ్బంది, పునరావాస కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల వల్లనే అత్యధిక మరణాలు

**- నిర్లక్ష్యం కారణంగా కుటుంబాలు అనాధలవుతున్నాయి**

**- ప్రజల ప్రాణాల రక్షణ కోసమే పోలీస్ ట్రాఫిక్ రూల్స్**

**- గంజాయి రవాణా నియంత్రణలో భద్రాద్రి జిల్లా ఫస్ట్**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 10:



దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల కారణంగానే అత్యధికంగా మరణాలు జరుగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజు, ఐపీఎస్ అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణ కోసమే పోలీస్ శాఖ ట్రాఫిక్ రూల్స్ ను అమలు చేస్తుందని, అయినా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉన్న వారు కూడా నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ ప్రమాదాల బారిన పడుతుండటం బాధాకరమని అన్నారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎల్లంకి గార్డెన్లో బుధవారం ఏర్పాటు చేసిన "రోడ్ సేఫ్టీ" గ్రామసభకు ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. గ్రామాలలో రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసుకొని రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. నిబంధనలను పాటించకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, పర్యవసానంగా కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడుపుతూ కనిపించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి ప్రాముఖ్యత వివరించారు. గొడవలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి కేసుల పరిష్కారానికి సీసీ కెమెరాల ఫుటేజ్ సహాయపడతాయని గ్రామ ప్రజలకు వివరించారు. సైబర్ నేరాల విషయంలోనూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారినపడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణాను అడ్డుకోవడంలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. గత రెండేళ్లలో దాదాపు 15 వేల కిలోల గంజాయిని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, మోటారు వాహనాల అధికారి వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజర్ తేజస్వి, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి ్మ, షీటీం జిల్లా ఇంచార్జ్ రమాదేవి, ఎస్సైలు బాదావత్ రవి, మనీషా, రమాదేవి, అరుణ, విజయసింహారెడ్డి, ప్రవీణ్ కుమార్, తహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరాం, పలు శాఖల అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదప్రజల నడ్డి విరుస్తున్న ఎన్డిఏ

- సామాన్యులపై అదనపు భారాలు మోపడం దుర్మార్గం
- పెంచిన ఇంధన, గ్యాస్ ధరలతో పేదోడి నడ్డివిరుస్తున్న కేంద్ర సర్కార్
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




కొత్తగూడెం, జూన్ 10 ప్రభాతవార్త: కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల పొట్టకొడుతుందని, ప్రజలపక్షాన ఉద్యమాల ఉధృతిని పెంచి పాలకులకు కళ్ళు తెరిపిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పెంచిన ఇంధన ధరలు తగ్గించాలని, నిత్యావసరాల ధరలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సామాన్య ప్రజలపై అదనపు భారాలు మోపడం దుర్మార్గమన్నారు. పెంచిన ఇంధన, గ్యాస్ ధరలతో పేదోడి నడ్డివిరుస్తున్న కేంద్ర సర్కార్, ధనవంతులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతోందని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే [illegible] నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రానికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతున్న పాలకుల తీరుపై రాజీలేని పోరాటాలు చేస్తామని, తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, నరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, మున్నా లక్ష్మి కుమారి, చంద్ర నరేంద్ర కుమార్, వి పూర్ణచందర్ రావు, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, మువ్వా వెంకటేశ్వర్ రావు, భూక్యా దస్రు, యు రాహుల్, ఎస్ కె ఫహీమ్, మండలాల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

- వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

కొత్తగూడెం, జూన్ 10 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులు ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం పంపిణీలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున వ్యవసాయ కార్యకలాపాలను జాగ్రత్తగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం లేదా వర్షాలలో అంతరాలు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.

# బూత్ కమిటీలే కాంగ్రెస్ పార్టీ పునాదులు

- కొత్తగూడెం క్లబ్ లో బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా శిబిరం
- పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి



కొత్తగూడెం, జూన్ 10 ప్రభాతవార్త: బూత్ కమిటీలే కాంగ్రెస్ పార్టీ పునాదులని, రాబోయే ఎన్నికల్లో బిఎల్ఎ ల పాత్ర కీలకం అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం క్లబ్ లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ ఎ) శిక్షణ శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై బిఎల్ఎలకు దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం బూత్ స్థాయిలో గెలిస్తేనే సార్థకం అవుతుందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలలో కీలకమైన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సమీపిస్తున్న తరుణంలో కీలకమైన సూచనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ లో బూత్ స్థాయి ఏజెంట్ లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక వంటి వారని కొనియాడారు. సమగ్ర ఓటరు నమోదును నిర్ధారించడం అర్హులైన ఓటర్లందరినీ, ముఖ్యంగా యువత, మహిళలు, అణగారిన వర్గాల వారిని చురుకుగా నమోదు చేసుకునేలా చర్య తీసుకోవాలని సూచించారు. ప్రజల తీర్పునకు ప్రధాన సంరక్షకులు, పార్టీ బలానికి పునాది అన్నారు. ప్రతి బిఎల్ఎ అంటే ఒక్కో సైనికుడని కొనియాడారు. ప్రతిపాదిత తొలగింపులను ధృవీకరించడం, ఏ ఒక్క నిజమైన ఓటరును జాబితా నుండి తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్షాల కుట్రలు, దొంగ ఓట్లు, డబ్బు ప్రలోభాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగరేయాలి ఆకాంక్షించారు. డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. 18 ఏళ్ళు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి తొలగింపు, అడ్రస్ మార్పులు ఫారం6, 7, 8, ఎన్యూమరేట్ ఫారం ద్వారా వెంటనే చేయించాలి అన్నారు. బిఎల్ వోలతో సమన్వయం చేసుకొని బూత్‌లో 100 శాతం ఓటింగ్ జరిగేలా చూడాలి అన్నారు. పోలింగ్ రోజు ఏజెంట్‌గా మీరు చూపే చొరవే మన గెలుపును నిర్ణయిస్తుంది అని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారిని కలవాళ్ళని అన్నారు. వారి ఓటు కాంగ్రెస్‌కే పడేలా చూడడం బిఎల్ఎల వంతు అని అన్నారు. బిఎల్ఎ సమస్య వచ్చినా డీసీసీ నేరుగా అండగా ఉంటుంది అని జిల్లా అధ్యక్షురాలు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్వాల శీను, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తిక్, అర్జున్ రావు, అంతోటి పాల్, ఎం ప్రసాద్ బాబు, మంద హనుమంతరావు, కోదుమూరి శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, నాగార్జున శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి శేఖర్, రంగారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్, అబ్బర్వర్ రాథోడ్ డిసిసి జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను పెంచేందుకు కృషి చేయాలి...

- మాతృ, శిశు మరణాలను తగ్గించాలి డిఎంహెచ్ఓ తుకారాం రాథోడ్

కొత్తగూడెం, జూన్ 10 ప్రభాతవార్త: గర్భిణీలు యోగా, తేలికపాటి వ్యాయామాలు చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్య విద్య అందించాలని, ప్రసవానంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి తల్లికి అవగాహన కల్పించాలని, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మొదటి విడతగా ల్యాబ్ టెక్నీషియన్లతో నిర్వహించిన సమావేశంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ, ప్రత్యేక ఆరోగ్య శిబిరాల ఏర్పాటు, శాంపిల్ సేకరణను వేగవంతంగా నిర్వహించడం, రోగులకు సరైన నిర్ధారణ చేసి తగిన చికిత్స అందించడంపై సూచనలు చేశారు. అనంతరం నర్సింగ్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరం లేని సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఏఎన్సి పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణీల ప్రత్యేక ప్రొఫైల్‌ను నిర్వహించాలని, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిరంతర పరీక్షలు చేయించాలని తెలిపారు. అలాగే ఈడిడి క్యాలెండర్‌ను సక్రమంగా నిర్వహిస్తూ ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలలో రక్తహీనత (అనీమియా) గుర్తింపు, చికిత్సపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గర్భిణికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలకు తప్పనిసరిగా సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. మాతృ మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించేందుకు ప్రతి గర్భిణికి సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లి మరియు శిశు ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత ముఖ్యమని వివరించాలని సూచించారు. ప్రసూతి వార్డులు, లేబర్ రూమ్‌లలో అన్ని ప్రోటోకాల్స్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని, వార్డుల పరిశుభ్రత మరియు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ, వ్యర్థాల వేరు వేరు నిర్వహణకు ప్రత్యేక బిన్లను వినియోగించాలని ఆదేశించారు. అదేవిధంగా ఓపీ, ఐపీ రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి నిర్వహించాలని సూచించారు. పాము కాటు, కుక్క కాటు, ఇతర జంతువుల కాటు బాధితులకు తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కేంద్రంలో "నార్మల్ డెలివరీ మోటివేషన్" వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి, గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజూ యోగా మరియు తేలికపాటి వ్యాయామాలపై అవగాహన కల్పించడం ద్వారా సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని నర్సింగ్ ఆఫీసర్లను ఆదేశించారు. సమతుల్య ఆహారం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. రోజువారీ ఆహారంలో సుమారు 50 శాతం కార్బోహైడ్రేట్లు, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు, 25 శాతం ప్రోటీన్లు, 25 శాతం పండ్లు, కూరగాయలు మరియు ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఆరోగ్య విద్య కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి, వ్యాయామం, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించాలని నర్సింగ్ ఆఫీసర్లకు సూచించారు. ఈ సమావేశంలో మాతృశిశు ఆరోగ్య సేవల బలోపేతం, సాధారణ ప్రసవాల పెంపు, మాతృ మరియు శిశు మరణాల తగ్గింపు, అనీమియా నివారణ, సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్, తల్లిపాల ప్రోత్సాహం మరియు నాణ్యమైన వైద్య సేవల అందజేతపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాయి కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాందాస్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కూరాకుల గోపికి పలువురు నివాళులు

**ఖమ్మం అర్బన్, జూన్ 10(ప్రభాతవార్త):**

సీనియర్ జర్నలిస్టు,సీపీఐ జిల్లా నాయకులు కూరాకుల గోపి చిత్ర పటానికి పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, మున్నూరు కాపు నాయకులు నివాళులు అర్పించారు.ఇటీవల గోపి గుండెపోటు తో మరణించిన విషయం విధితమే. కాగా బుధవారం దశదిన కర్మ తన స్వస్థలం రఘునాథ పాలెం మండలం పాపటపల్లి గ్రామం లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీ నేతలు, కుల పెద్దలు మరియు జర్నలిస్టులు పాల్గొని గోపి చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించి జోహార్లు తెలియచేశారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు, మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,కోశాధికారి మడూరి పూర్ణ చందర్ రావు, సముద్రాల శ్రీనివాసరావు,



సీనియర్ జర్నలిస్టులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, గుంటుపల్లి శ్రీదేవి, వేగినాటి మాధవరావు, షాదిక్, మున్నూరు కాపు జిల్లా మరియు నగర నాయకులు ఉండిలా గంగాధర్, మాటేటి రవి, పసుపులేటి ఉపేందర్, ఆకుతోట రాజశేఖర్, పిన్నెల్లి శ్రీనివాసరావు, పిన్ని కోటేశ్వరరావు, వడ్డె గౌరయ్య, ఉయ్యూరు వెంకట నారాయణ, లక్ష్మీ ్మ నారాయణ, శేఖర్, బోడ వీరన్న , పగడాల మల్లేశ్ మరియు మండల, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో సమావేశం అయిన పువ్వాడ నగర్ గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్

**రఘునాదపాలెం,ప్రభాతవార్త,జూన్ 10:**

రఘునాథపాలెం మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం కు సంబంధించి ప్రజల యొక్క సమస్యలను సర్పంచ్ అయినా షేక్ సిద్దిక్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. అందులో భాగంగా పువ్వాడ నగర్ గ్రామానికి అధికంగా ఇందిరమ్మ ఇండ్లు ఎంతో అవసరం ఉందని ఎంతోమంది పేద వాళ్ళు ఉన్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు అలాగే ప్రజల కి ఎల్లప్పుడూ నేను వెన్నంటే ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచు లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చిలుక మధుసూదన్ రెడ్డి జన్మదినం..

## - రామరాజు యాకన్న ఆధ్వర్యంలో సాయిరాం

## గ్యాస్ట్రో హాస్పిటల్‌లో రోగులకు పండ్ల పంపిణీ

**ఖమ్మం అర్బన్, జూన్ 10(ప్రభాతవార్త):**

కోహెడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు రామరాజు యాకన్న ఆధ్వర్యంలో సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జంగాల సునీల్ కుమార్ పాల్గొని మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇంకెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షి ంచారు . అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . మానవతా దృక్పథాన్ని



చాటినందుకు రామరాజు యాకన్నను అభినందించారు . సమాజ సేవే నిజమైన జన్మదిన వేడుక కు అర్థమని అన్నారు . ఈ కార్యక్రమంలో సరస్వతి , శ్రీవాణి , దివ్య , అమల , మోనిక సుమ , అశ్విని , పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు .

# నిందితున్ని కటినంగా శిక్షించాలి

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు

**ఖమ్మం అర్బన్ జూలై 10(ప్రభాతవార్త):** ఖమ్మం నగరం 58 వ డివిజన్ కు చెందిన ఆల్ రాజకీయ పార్టీల ఆధ్యర్యంలో చిన్నారి పాపకు జరిగిన దారుణ సంఘటనకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించటం జరిగింది..రౌడీ షీటర్ గౌస్ పాషా చేసిన కిరాతక దారుణ చర్య సభ్యసమాజం తలదించుకునేలా చేసిందనీ వాడిని కటినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు జిల్లా శెట్టి రంగారావు, సిపిఎం 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సిపిఐ నాయకులు బోడ వీరన్న,58 వ డివిజన్ ఆల్



పార్టీల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి,నల్లమల వేణు,చాగంటి రామక్రిష్ణ, నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు,మాదినేని సీతయ్య,సత్యనారాయణ, రాంబాబు, నరసింహారావు, రామాచారి, కృష్ణచారి, ఉపేందర్ మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ఆస్పత్రికి త్రివేణి విద్యార్థుల నగదు వితరణ

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 10, ప్రభాతవార్త:**

ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఖమ్మం త్రివేణి పాఠశాలల విద్యార్థులు సేకరించిన సహాయ నిధి నుంచి 1,01,116 రూపాయల నిధిని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బసవతారకం హాస్పిటల్ చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి అందించి, శాలువా తో సత్కరించారు. త్రివేణి పాఠశాల ల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, బసవతారకం హాస్పిటల్స్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ ని వారి జన్మదినం సందర్భంగా కలిసి పిల్లలు సేకరించిన నిధిని అందజేయడం జరిగింది. త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. త్రివేణి సంస్థలు మానవత్వం మనిషి తత్వం అనే నినాదంతో అనేక ఛారిటీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి అని తెలియజేశారు. కరోనా సమయంలో గానీ, మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా కాని, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్ల వితరణలో గాని, జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో



నిధిని సేకరించి ప్రతి సంవత్సరం గవర్నర్ సహాయనిధికి అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇలా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా త్రివేణి విద్యాసంస్థలు, త్రివేణి విద్యార్థులు ఛారిటీ కార్యక్రమాలలో ఎప్పుడు ముందుంటారని డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు బాలకృష్ణ మాట్లాడుతూ త్రివేణి పిల్లల సహాయ సేవా నిరతిని కొనియారు .ఈ కార్యక్రమంలోపాఠశాలల సి ఓ అడ్మిన్ అప్పారావు,సి ఆర్ ఓ లు వెంకట్రావు, సాయి నరసింహారావు, సుబ్బారావు,సెంట్రల్ ఎకౌంట్స్ ఆఫీసర్ చెంచా రావు పాల్గొన్నారు.




# అత్యాధునిక హియరింగ్ ఇంప్లాంట్ శాస్త్ర చికిత్స

## - 8 ఏళ్ల బాలికకు వినికిడి పునరుద్ధరణ

## - మలక్‌పేట్ యశోద ఆసుపత్రి ఈఎన్‌టి సర్జన్ డాక్టర్.రఘు కుమార్

**ఖమ్మం వైద్య విభాగం, జూన్ 10(ప్రభాతవార్త):**




హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ లో అత్యాధునిక హియరింగ్ ఇంప్లాంట్ శాస్త్ర చికిత్స విజయవంతం గా నిర్వహించామని ఇఎన్టి సర్జన్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు చిన్ననాటి నుంచి కుడి చెవిలో వినికిడి లోపం ఉండగా, మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స అందించారు. పరీక్షల అనంతరం ఆమెకు ఖిరైట్ మైక్రోటియా విత్ హియరింగ్ లాస్‌ఖి అని నిర్ధారించగా, వైద్యులు శస్త్రచికిత్స ను సూచించారు.బాలికకు రైట్ బోన్ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ (ఓసియ300) శస్త్రచికిత్స ను సాధారణ మత్తులో (జనరల్ అనేస్తేసినా ) విజయవంతంగా నిర్వహించారన్నారు. పిల్లల్లో వినికిడి లోపం, ముఖ్యంగా పుట్టుకతోనే లేదా చిన్న వయస్సు లోనే ఉంటే, మాటల అభివృద్ధి,కమ్యూనికేషన్ నైపుణ్యాలు,మొత్తం జీవన నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు . మైక్రోటియా వంటి పరిస్థితి ల్లో బయటి చెవి సరైన రీతిలో అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి లోపం ఏర్పడుతుంది. ఈ సమస్యను సమయానికి గుర్తించి చికిత్స చేయకపోతే, పిల్లల భాషా అభివృద్ధి ఆలస్యమవడంతో పాటు వారి విద్యా, సామాజిక అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.ఆధునిక ఈఎన్టీ వైద్యంలో బీసీ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్స్ ( ఓ సియా వంటి పద్ధతులు) ఎంతో సమర్థవంతమైన పరిష్కారాలుగా నిలుస్తున్నాయన్నారు.బాలికకు శస్త్ర చికిత్స ఎటువంటి అంతర్గత సమస్యలు లేకుండా విజయవంతంగా పూర్తయింది.శస్త్రచికిత్స అనంతర సంరక్షశస్త్రచికిత్స అనంతరం బాలికకు సమగ్ర వైద్య పర్యవేక్షణలో కింద పేర్కొన్న చికిత్సలు అందించారు: ఐవి ద్రవాలు (ఐ వి ఫ్లూయిడ్స్ ), యాంటీబయాటిక్స్, మరియు నొప్పి నివారణ మందులునిరంతర పర్యవేక్షణ, సహాయక చికిత్స పోస్ట్‌ఆపరేటివ్ దశ సజావుగా సాగి, బాలిక ఆరోగ్యం మెరుగుపడిందిని అన్నారు.. అనంతరం బాలికను స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి, ఫాలోఅప్ కోసం సూచనలు ఇచ్చారన్నారు."మైక్రోటియా మరియు కన్డక్టివ్ హియరింగ్ లాస్ ఉన్న పిల్లల్లో ఓసియా వంటి బోన్ కన్డక్షన్ ఇంప్లాంట్లు అత్యంత సమర్థవంతమైన పరిష్కారం. ముందస్తు జోక్యం ద్వారా వినికిడి మెరుగుపడటంతో పాటు, మాటల మరియు భాష అభివృద్ధికి ఇది కీలకంగా సహాయపడుతుంది. ఈ కేసులో సమయానికి శస్త్రచికిత్స చేయడం వల్ల బాలికకు మెరుగైన వినికిడి మరియు భవిష్యత్ అభివృద్ధికి మంచి అవకాశం లభించింది. యశోద ఆసుపత్రిలో ఈఎన్టి వైద్య నిపుణులు సేవలు మరియు రోగి కేంద్రీత వైద్య విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇష్టమైన పిల్లల వినికిడి సమస్యలను కూడా అత్యంత ప్రమాణాలతో చికిత్స చేసే సామర్థం ఆసుపత్రి ప్రత్యేకతగా పేర్కొన్నారు అత్యధిక ఆపరేషన్ థియేటర్లు ఆధునిక నిర్ధారణ సదుపాయాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సమన్వయం ఈ విజయానికి కారణమని వెల్లడించారు. మలక్పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో అత్యాధునిక సాంకేతికత నిపుణుల బృందంతో పిల్లలలో వినికిడి లోపాలను సమర్థవంతంగా చికిత్స అందిస్తుందని తెలిపారు ముందస్తు ద్వారా పిల్లల భవిష్యత్తు అభివృద్ధిని మెరుగుపట్టణం తమ లక్ష ్యమని స్పష్టం చేశారు.

# ఆరిఫా రోష్ని రీమా వృద్ధాశ్రమంలో దోసపాటి జన్మదిన వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 10:** అశ్వాపురం మండల కేంద్రం మంచికంటినగర్ లో గల ఆరిఫారోష్ని రీమా వృద్ధాశ్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త,శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆశ్రమం లోని వృద్ధుల మధ్య కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియచేసిన అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు,పండ్లు, బ్రెడ్, స్వీట్స్ యాదవ సంఘం నాయకులు నక్కిన బోయిన పాపారావు గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గద్దల నాగేశ్వరరావు, ఇసంపల్లి కృష్ణమాదిగ, చుంచు రామ్మూర్తి,గద్దల రామకృష్ణ,కొమ్ము రాంబాబు షేక్ నయీమ్,ఇల్లుటూరి మహేష్,ఎండి కరీం,నరేష్, మురికిపూడి అశోక్ వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 10:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభకు మండల స్థాయి అధికారులు హాజరై ప్రణాళిక అమలు,గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక సదుపాయాలు, పారిశుద్ధం,తాగునీటి సరఫరా,సంక్షేమ పథకాల అమలు,ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్తుల నుంచి వచ్చిన వినతులు,సమస్యలను అధికారులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్,ఎంపీడీవో ముత్యాలరావు,ఎంఈఓ వీరస్వామి,ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్,మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# మణుగూరు బస్టాండ్ పనులను వెంటనే ప్రారంభించాలి

- మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:** గత తెలంగాణ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో మణుగూరు పట్టణానికి మంజూరైన రూ. 5 కోట్ల నిధుల బస్టాండ్ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మణుగూరు తహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.లక్ష జనాభా కలిగిన మణుగూరు పట్టణానికి ఒక మంచి బస్టాండ్ నిర్మించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, 2023లో అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో భూమి పూజ కూడా చేయించారని గుర్తుచేశారు. భూమి పూజ జరిగి ఇన్నాళ్లవుతున్నా నేటికీ పనులు మొదలుపెట్టకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్టాండ్ పనులను తక్షణమే ప్రారంభించాలని, లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, ధర్మావత్ నరసింహారావు, షేక్ కరిష్మా, ఎదలవల్లి శారద, వాంకుడోత్ నాగేంద్రబాబు, తిరుమల, గుండి గౌరీ, గుండి సర్వేశ్వరరావు, కంభంపాటి శ్రీను, బుద్ధుల ప్రసాద్, కట్ట రాజ్ కుమార్, వనమాల రాంబాబు, నరసింహారావు, గంజి నరేందర్, పిన్నమనేని హేమంతరావు, కుమ్మరికుంట్ల వెంకటసోములు, సూత్రపు నాగభూషణం, పల్లపు శ్రీను, సుతారి వెంకన్న, చందర్, బోయల సృజన, షేక్ గౌసియా, రేగుంగడ్డ సుజాత, కౌర్ కలబోయిన సుబ్రమణ్యం, ఉసికెల రమణ, ఐతరాజు సాయికుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ప్రజా పాలన గ్రామ సభ



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరాయిగూడెం, అన్నారం గ్రామాలలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పలు కీలక వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. పంటల వైవిధ్యీకరణ ఆవశ్యకత, యూరియా ఎరువుల తక్కువ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, సన్న రకాల వరి సాగు ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. అలాగే నేల నమూనాల సేకరణ ద్వారా భూసారాన్ని తెలుసుకుని, దానికి అనుగుణంగా సమతుల్య ఎరువులను ఎలా వినియోగించాలో అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు, వైద్య, రెవెన్యూ అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిడిదొడ్ల సేవలు చిరస్మరణీయం

**మణుగూరు, ప్రభాత వార్త, జూన్ 10:**



మణుగూరు గడ్డపై చెరగని ముద్ర వేసిన మిడిదొడ్ల నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని జీఎల్కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా కొనియాడారు. ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో బుధవారం కొండాపురం సీహెచ్‌పీ రైల్వే సైడింగ్, రామాలయం అడ్డా వద్ద నిర్వహించిన నాగేశ్వరరావు సంతాప సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారునిగా, మోటార్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఏరియా నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన అంకితభావంతో పనిచేశారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో జేఏసీ నాయకుడిగా చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, సూపర్‌వైజర్లు టి. లక్ష్మీ ్మనారాయణ, బి. నగేష్, కార్మికులు సంజీవరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, కృష్ణ, లక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో నేడే జిల్లా వ్యకాస మహాసభలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:** మణుగూరు మండల కేంద్రం లోని స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో ఈ నెల 11న గురువారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు ఘనంగా జరగనున్నాయని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా లోని 23 మండలాల నుండి తరలివచ్చే జిల్లా ప్రతినిధులకు సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. ఉదయం స్థానిక శ్రామిక భవన్ నుండి కిన్నెర కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక చట్టాలను తిప్పికొట్టేందుకు, ఉపాధిని దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు ఈ సభలో రూపకల్పన చేయనున్నట్లు, ఈ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# అశ్వాపురం రైల్వే స్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్లను ఆపాలి

- ప్లాట్‌ఫారమ్, లైటింగ్, టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలి
- తుర్రవారిగూడెం సర్పంచ్,ఉప సర్పంచ్ డిమాండ్

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 10:**



అశ్వాపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రైళ్లను నిలపడంతో పాటు, స్టేషన్‌లో కనీస వసతులు కల్పించాలని తుర్రవారిగూడెం గ్రామ సర్పంచ్ కుంజ జాన్,ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ రైల్వే స్టేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,కానీ ఈ స్టేషన్ లో ఆగకపోవడం వల్ల స్థానిక విద్యార్థులు,ఉద్యోగులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మన ఊరిలోనే స్టేషన్ ఉన్నా, రైలు ఎక్కడానికి పక్క ఊర్లకు వెళ్లాల్సి రావడం తో సమయానికి ప్రయాణికులు స్టేషన్ కి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదే అశ్వాపురంలో రైల్వే స్టేషన్ ను ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లయితే మండల ప్రజలకు ఇబ్బందులు తగ్గి ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని,కావున అధికారులు తక్షణమే అశ్వాపురంలో రైల్వే స్టేషన్ నందు కనీస వసతులు ఏర్పాటుచేసి టికెట్ కౌంటర్ నెలకొల్పాలని కోరారు.

# మణుగూరు ఏరియా పీవీ కాలనీలో పశువుల సంచారాన్ని నివారించాలి

- ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ

**జీఎంకు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో పశువుల సంచారాన్ని తక్షణమే నివారించాలని, చింతల ఎల్లమ్మ మృతి వంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏరియా ఎస్వో టూ జీఎం డి. వెంకట రామారావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ.. కాలనీలో పశువుల సంచారం వల్ల పారిశుద్ధం దెబ్బతినడమే కాకుండా, మొక్కలు, వాహనాలు ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కాలనీలో జరిగిన పశువుల కొట్లాటలో సింగరేణి ఉద్యోగి మాతృమూర్తి చింతల ఎల్లమ్మ (80) ప్రాణాలు కోల్పోవడం కాలనీవాసులను తీవ్రంగా కలచివేసిందన్నారు. సింగరేణి యాజమాన్యం, కూనవరం పంచాయతీ కార్యదర్శితో సమన్వయం చేసుకుని పశువులు, కోతుల సంచారానికి అడ్డుకట్ట వేయాలని, బాధ్యులైన యజమానులపై చర్యలు తీసుకుని పశువులను గోశాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు మంగీలాల్, గుర్రం శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఈ. రాజేష్, వరికెళ్ల ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# మాకు ప్రాణహాని ఉంది

**- ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య చిచ్చు**

**- పెద్దన్నపై తమ్ముళ్ల ఘాతుకం..**

**- ప్రాణభయంలో బాధిత దంపతులు**



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం దాస్ తండా పంచాయతీ పరిధిలోని రేగులతండా గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన తేజావత్ కిషన్, మాజీ దంపతులకు మోహన్, శోభన్, సుమన్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. 2021లో తల్లి, 2025లో తండ్రి మరణించడంతో కుటుంబ ఆస్తుల పంపకాల అంశం తెరపైకి వచ్చింది. తల్లిదండ్రులు వదిలి వెళ్లిన భూములు, బంగారం తదితర ఆస్తులను సమానంగా పంచుకోవాలని పెద్దన్న మోహన్ సూచించగా, అదే వివాదానికి కారణమైందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన నెహ్రూ అనే వ్యక్తి జోక్యంతో తమ్ముళ్లు శోభన్, సుమన్‌లతో కలిసి మోహన్ కుటుంబంపై కక్ష పెంచుకున్నారని తెలుస్తోంది. గత ఏప్రిల్ 14న తమకు ప్రాణహాని ఉందంటూ మోహన్, అతని భార్య మీనాక్షి టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితి మారలేదని వారు చెబుతున్నారు. ఇటీవల వివాదాస్పద వ్యవసాయ భూమిని దున్నేందుకు శోభన్, సుమన్ సిద్ధమవగా, తమ వాటా ఇవ్వకముందు పనులు చేయవద్దని మోహన్ దంపతులు అడ్డుకున్నట్లు సమాచారం. దీంతో అక్కడ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని, ఆగ్రహంతో తమ్ముళ్లు ట్రాక్టర్‌ను వారిపైకి దూసుకెళ్లడంతో పాటు కర్రలతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో మోహన్ చేతి ఎముక విరగగా, మీనాక్షికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మే 30న బాధితులు మరోసారి పోలీసులను ఆశ్రయించగా, విచారణ అనంతరం జూన్ 8న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ప్రధాన నిందితులైన శోభన్, సుమన్‌లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, వారు మరుసటి రోజే బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని మోహన్ దంపతులు ఆరోపిస్తున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తారా.. మీ అంతు చూస్తాం.. మీకు ఆస్తిలో ఒక్క పైసా కూడా రానివ్వం" అంటూ బహిరంగంగా హెచ్చరిస్తున్నారని తెలిపారు. అలాగే నెహ్రూ, అతని కుమారుడు కూడా ప్రాణహాని కలిగించేలా బెదిరింపులు చేస్తున్నారని వాపోయారు. తమ్ముళ్ల నుంచే ప్రాణహాని పొంచి ఉందన్న భయంతో జీవిస్తున్నామని, తమకు పోలీసు రక్షణ కల్పించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్, మీనాక్షి దంపతులు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం బేతంపూడి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై జిలుగు జనములు విత్తనలను రైతులకు పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటి అన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోనీ అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ వ్యవసాయ అధికారి అన్నపూర్ణ ఏ ఈ ఓ లు పలువురు సర్పంచులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికై గ్రామసభ



**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి గ్రామపంచాయతీలో గ్రామ గ్రామసభ సర్పంచ్ బోడ బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సభలు అనే నినాదంతో గ్రామసభ నిర్వహించారు ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి శానిటరీ చెత్త ఇతర వ్యర్థాలు అన్ని వేరు చేసి డస్ట్ బిళ్లలో వేయాలని ప్రజలకు సూచించాలని ప్రజల తో కలిసి గ్రామ ప్రగతి కోసం ముందడుగు వేయాలని గ్రామసభలలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ వస్తేనే సభ నిర్వహించాలనీ వార్డు ప్రజల డిమాండ్..



**ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త :**

పట్టణం లోని 23 వ వార్డులో జరిగిన గ్రామసభను రెండోసారి స్థానిక ప్రజలు బహిష్కరించారు. వార్డ్ అధికారి నాగేశ్వరరావు అధ్యక్షతన వార్డు సభను నిర్వహించగా అక్కడికి చేరుకున్న ప్రజలు తాము వార్డు సభను బహిష్కరిస్తున్నామని సిపిఐ నాయకులు వార్డు ప్రజలు దాసరి రాజారావు, సాయి రాజేశ్వరరావు, బండారి బిక్షపతి, కటకం రాజారాం, రాజుతదితరులు వారికి తెలియజేశారు. ఎన్నికలలో గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు ఒక్కరోజు కూడా ఈ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత కనిపించలేదని వార్డు కౌన్సిలర్ లేనప్పుడు సవన్ ఎట్లా నిర్వహిస్తారని వారిని ప్రశ్నించారు. గెలిచినాడు నాటి నుండి నేటి వరకు అనేక కారణాలను చూపుతూ ముఖం చాటిస్తున్నారని కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మూడు నెలలకు ఒకసారి మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశానికి వచ్చి వెళుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు చైర్మన్ పదవి దక్కలేదన్న ఉద్దేశంతో వార్డుకి రావడం లేదని ఆరోపించారు. చైర్మన్ పదవి కావాలనుకున్నప్పుడు కౌన్సిలర్ గా ఎందుకు కొనసాగాలని తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు ప్రతిసారి ఏ ప్రభుత్వ కార్యక్రమాలు జరిగిన సమావేశం జరిగిన వార్డు నడిబొడ్డున నిర్వహించే 24 సెంటర్ ను కాదని చెప్పి రాజకీయ దురుద్దేశంతో ఇక్కడ ప్రజలు కౌన్సిలర్ తీరుపై తిరుగుబాటు చేస్తారని ఉద్దేశంతో సభాస్థలిని వేరే ప్రాంతానికి మార్చారని మండిపడ్డారు. నాడు సరితను గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేపిస్తామని ఆమె చైర్మన్ గా ఎన్నికవుతుందని మాయమాటలు చెప్పిన ఆమె వెంట తిరిగిన నాయకులు ఇప్పుడు సమాధానం చెప్పాలంటూ నిలదీయడంతో అక్కడికి చేరుకున్న దండ సోమ నరసయ్య మాజీ వర్డ్ కౌన్సిలర్ కుమార్ రవీందర్ తదితరులు ఆమె వచ్చినా రాకపోయినా మేము వార్డ్ ఇన్చార్జులుగా వ్యవహరిస్తూ పనులు చేపిస్తామనడంతో ఇరువురు మధ్య తీవ్రవాదం చోటుచేసుకుంది. అసలు మీరు ఎవరు కౌన్సిలర్ గా వ్యవహరించడానికి అంటూ నిలదీశారు. తామే వార్డుకి ఇంచార్జ్ కౌన్సిలర్లము తాము చెప్పిందే ఇక్కడ మున్సిపల్ అధికారులు నేను చెప్పిన పని చేస్తారంటూ కొందరు వ్యక్తులు 23వ వార్డులు తిరుగుతూ చెప్పుకుంటున్నారని దీనిపై కమిషనర్ తక్షణమే స్పందించి ఇలాంటి ఇన్చార్జి వ్యవస్థ రాష్ట్రంలో ఎక్కడైనా ఉందేమో అధికారికంగా చూపించాలని డిమాండ్ చేశారు. ఎవరు ప్రశ్నిస్తే వారి సంబంధించి ఇందిరమ్మ ఇండ్లను గాని పెన్షన్లు గాని ఇతర ప్రభుత్వ పథకాలు గాని రాకుండా చేస్తామని కొందరు వ్యక్తులు బహిరంగంగా వెల్లడిస్తున్నారని దీనిపై ప్రత్యక్ష ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 23 వ వార్డు కౌన్సిలర్ వార్డుకు వస్తుందా రాదా కేవలం సభలకే పరిమితం అవుతుందా తేల్చి చెప్పాలని దీనిపై జిల్లా కలెక్టర్ ఆర్ డి మున్సిపల్ రాష్ట్ర అధికారులను మున్సిపల్ శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. వార్డుల్లో నెలకొన్న సానిటేషన్ వీధిలైట్లు మంచినీటి సరఫరా అంతరాయం సంబంధించిన సమస్యలేవైనా ఉంటే వార్డులో కౌన్సిలర్ కి మద్దతుగా నిలిచిన వ్యక్తుల ఇంటిముందు ఆందోళన ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఆదర్శ కార్మిక నేత మిడిదొడ్ల నాగేశ్వరరావు

**ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:**



ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు కార్మిక వర్గానికి అంకితభావంతో సేవలందించిన ఆదర్శ నాయకుడని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. సీతారామయ్య పేర్కొన్నారు. నాగేశ్వరరావు మరణం మణుగూరు ప్రాంత కార్మికులకు తీరని లోటని ఆయన అన్నారు. నాగేశ్వరరావు సంతాప వారంలో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామంలో జిల్లా అధ్యక్షుడు కే. సారంగపాణి అధ్యక్షతన జిల్లాస్థాయి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, 35 సంవత్సరాల పాటు కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న నాగేశ్వరరావు చిట్‌ఫండ్ మోసాలు, కార్మికులు మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని తెలిపారు. కోల్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం సాధించడంలో, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్మిక పోరాట జెండాను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా, రాష్ట్ర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

**- 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్**

**ఇల్లందు అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:**

ప్రజల గడప వద్దకే పాలనను తీసుకెళ్లే లక్ష్యంతో వార్డు సభలు నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ తెలిపారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు వాటర్ ట్యాంక్ ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సూచనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి కుటుంబం తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాల అమలుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని వివరించారు. సభలో ప్రజలు నూతన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ సందీప్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## విద్యతోనే బంగారు భవిష్యత్తు.. ఆడెం.

### మెరిట్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*కొణిజర్ల జూన్10ప్రభాత వార్త :*

దేశ భవిష్యత్తు భావి భారత పౌరుల చేతుల్లో వుందని,ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన విద్యను అభ్యసించి సమాజానికి దోహదపడాలని మాజీ ప్రిన్సిపాల్ ఆడెం (ఆదామ్)అన్నారు.మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామలో ఇటీవల వెలువడిన10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉన్నత ప్రతిభతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని సర్పంచ్ సవల్ల నాగేశ్వరావు అధ్యక్షతన బుధవారం రాత్రి ఏర్పాటు చేసారు.ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ విద్యతోపాటు సమాజం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తితో విద్యలో ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని అప్పుడు మాత్రమే ఆర్థిక వ్యవస్థపై అవగాహన వస్తుందని సమాజాభివృద్ధి కావాలంటేమేధావుల ఆలోచనలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఒక సామాన్య వ్యక్తి సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని సాధ్యం కాదనుకున్నవారు అట్టడుగు స్థాయిలో వున్నవారు గొప్ప ఉద్యోగాలు సాధించిన పలు ఉదాహరణలతో విద్యార్థులకు సూచించారు.ఎంత కష్టమైన ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చున్నారు.అనంతరం స్వర్గీయ కొట్టే లాభాను,అన్నమ్మల జ్ఞాపకార్థం మెరిట్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన బహుమతులను వారి కుమారుడు జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక సభ్యులు కొట్టే రాజశేఖర్ ప్రధానం చేసారు. సర్పంచ్ నాగేశ్వరావు,సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీను చేతుల మీదుగా బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా రాజశేఖరను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు దునుకు వేలాద్రి ,పగడాల నగేష్, శంకర్రావు,వార్డు మెంబర్లు బండారు వెంకన్న, బొలమాల సరోజ,మాజీ ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య, డాక్టర్ బోయిన్పల్లి శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జ్యాంగాన్ని కూనీ చేస్తున్న బీజేపీమీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ

### కుట్రతోనేపిసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

*వైరా టౌన్ జూన్ 10 (ప్రభాతవార్త)*

ఎన్నికల్లో పోటీ చేసే రాజ్యాంగ హక్కును బిజెపి కాలరాస్తుంది అని పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు అన్నారు. బుధవారం కట్ల రంగారావు మాట్లాడుతూమధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈసీని అడ్డుపెట్టుకుని తిరస్కరింపజేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.మీనాక్షి నటరాజన్ పై బీజేపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ, అఫిడవిట్ పత్రాల్లో ఎలాంటి లోపాలు లేకున్నా కేవలం రాజకీయ దురుద్దేశంతో బిజెపి తప్పుడు విధానాలకు పాల్పడుతుంది,ఒక రాజ్యసభ స్థానం గెలవడం కోసం బిజెపి దిగజారుడు రాజకీయాలు అని అన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ని కలిసిన ఎం బి ఐ వెంకటస్వామి

*వైరా టౌన్ జోన్ 10 (ప్రభాతవార్త)*

నూతనంగా నియమితులైన ఎం వి ఐ వెంకటస్వామి వైరాలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం



అందించి శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద గిరిజనులపై దాడిని ఖండించిన అమర్లపూడి

*దమ్మపేట, జూన్ 10 ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి బీట్ గుడిపాడు శివారులో పేద గిరిజనులు వ్యవసాయ పనులకు అటవీ అధికారులు ఆటంకపరచడాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఖండించింది. ఈ మేరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ గత టీఆరఎస్ ప్రభుత్వ కాలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే క్రమంలో ఈ భూములన్నింటికీ సర్వే నిర్వహించారన్నారు. ఇందులో 60 ఎకరాలకు పట్టాలు కూడా వచ్చాయని, సాంకేతిక కారణాలతో 25 ఎకరాలకు పట్టాలు రాలేదని పేర్కొన్నారు. పట్టాలు లేవనే నెపంతో అటవీ అధికారులు నిత్యం దాడులు నిర్వహించి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని రాము విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే రణరంగాన్ని తలపించే విధంగా ఘర్షణ వాతావరణం సృష్టించటం చట్ట వ్యతిరేకం అన్నారు. పెద్ద సంఖ్యలో అటవీ అధికారులు పోడు సాగుదారులపై దాడి చేయడం, ఇరువర్గాలకు గాయాలయ్యే విధంగా అటవీ అధికారులు వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారి భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి

*అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.10వేల వేతనం పెంచి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం భోజనం కార్మికుల మండలకమిటి సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వండి పెట్టే మెనూ ప్రస్తుత మార్కెట్ ధరలను బట్టి అమలు చేయలేరని, వంట కార్మికులకు కట్టెల బిల్లులు గ్యాస్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఒక పైసా కూడా ఇవ్వటం లేదని ఇప్పటికే కొన్ని పాఠశాలలో తమ సొంత గ్యాస్ బండలు పాఠశాలలో ఉపయోగిస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ బండలు, గుడ్లు ప్రభుత్వమే అంగన్వాడి పాఠశాలలకు ఇస్తున్నట్లు సరఫరా చేయాలని, పాఠశాలల రీఓపెనింగ్ కంటే ముందే ప్రకటించాలని, వంట కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని, నాణ్యమైన రెండు జతల కాటన్ యూనిఫాంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు మురహరి రఘు, కేసుపాక నరసింహరావు, సీత ,నన్నీ, నాగదుర్గ, యామిని, వెంకటలక్షి ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.




## శివాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు

*దమ్మపేట రూరల్ జూన్ 10 ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో నిర్విరామంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిధిలోని



ముష్టిబండ గ్రామ శివారులోని శివాలయంలో బిజెపి పార్టీ నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా అత్యధిక సంవత్సరాలు పాలించిన రెండో వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనత సాధించారని, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి సేవ చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బిజెపి నాయకులు తంబళ్ల రవి తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గూడ ముత్యాలరావు, దొడ్డ సతీష్, పూచి ప్రసాద్, కారం రత్నకుమారి, శివ, సుజాత పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో గ్రామ సభలు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:*

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వార్డు సభలు బుధవారం మున్సిపల్



వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ అధ్యక్షతన 12వ వార్డు, 13వ వార్డు, 16 18 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభలలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం రేషన్ కార్డులు కోసం ఇంటి స్థలాలలతోపాటు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిశీలించాలని స్థానిక ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చినారు. వీటితోపాటు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సీజనల్ వ్యాధులు అరికట్టాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత ఎంతో ప్రాముఖ్యమని మున్సిపల్ కమిషనర్ దిలీప్ స్థానికులకు వివరించారు. ప్రతి వార్డులో ఇంటింటికి మున్సిపల్ చెత్త వాహనం వచ్చి వెళుతుందని ఈ వాహనాలలో ఇంటిలో వెలువడే తడి పొడి చెత్తను వేరువేరుగా చెత్త డబ్బాలలో ఉంచి మున్సిపల్ సిబ్బందికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, అధికారులు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేర్వేరు పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష,

### జరిమానాప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్.

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఇంట్లో ఒంటరిగా వున్న బాలికను భూక్యా నరేష్ 30సం,,బాలిక ఇంట్లోకెల్లి లైంగిక వేధింపులకు ఒడిగట్టిన నిందితుడికి మూడేళ్ల ఆరు నెలల జైలు, పన్నెండు వేలు జరిమానా, బాధితులపై దాడికి పాల్పడిన ముగ్గురికి ఆరు నెలలు జైలు , వేయి రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా !! సెషన్స్ జడ్జి గౌరవ బి. శ్రీనివాసరావు గారు బుధవారం తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2023 ఏప్రిల్ 9 న బాధితురాలైన బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నిందితుడైన రఘునాథపాలెం మండలం, జానబాద్ తండా చెందిన భూక్యా నరేష్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిసి అడిగేందుకు నిందుతుడి ఇంటికి వెళ్ళిన బాలిక తల్లిదండ్రులపై నిందుతుడి బంధువులు దాడి చేశారాని ఇచ్చిన ఫిర్యాదుతో రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పోక్సో, దాడి కింద కేసు నమోదు చేశారు. ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్...అదేవిదంగా 2024 ఫిబ్రవరి నెలలో బాలికను ప్రేమిస్తున్నాని, పెళ్లి చేసుకోవాలని, ఫోన్లో మాట్లాడాలని భూక్యా నరేష్ తిరిగి వేదిస్తున్న నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు జానబాద్ తండా ప్రస్తుతం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న నేపథ్యంలో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ నమోదు అయిన కేసులో ఐదు ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, 21 వేల జరిమానా విదిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా !! సెషన్స్ జడ్జి గౌరవ బి. శ్రీనివాసరావు గారు బుధవారం తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఎస్సైలు రవి, సురేష్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ సాంబాశివరావు , వెంకయ్య, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పత్రిక సమావేశం

### నిర్వహించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్....

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ...

*వైరా టౌన్ జూన్ 10 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత పేదవాడి కళ నెరవేర్చే విధంగా సంక్షేమ పథకాలను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన ఈ రాష్ట్రాన్ని గత పాలకులు నిర్వీర్యం చేసి అప్పులపాలు చేసిన దాన్ని అధిగమించుకుంటూ, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తూ రైతన్న కాపాడుకుంటూ ఈరోజు పరిపాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సారథ్యంలో ఈరోజు రాష్ట్రంలో సస్యశ్యామలంగా పరిపాలన నడుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పక్కా గృహాలు నిర్మాణం జరగాలని. ఐదు లక్షల



రూపాయలు పూర్తి సబ్సిడీతో పేద ప్రజలకు అందించడం జరిగింది. అదేవిధంగా వైరా మున్సిపాలిటీ గురించి మాట్లాడుకుంటే గత పాలకులు పరిపాలన చేయలేక డబ్బులను దోచుకొని ఎక్కడ పనులు అక్కడ అర్థాంతరంగా వదిలిపోతే వాటన్నిటిని సరిదిద్ద వీలు లేకుండా నిర్వీర్యం చేసి పోయారు. అయినా సరే వాటన్నిటికీ మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రీటెండర్లు పిలిచి వాటన్నిటిని సుందరీ కారణ చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. అదేవిధంగా ఈరోజు కేంద్రంలో డబల్ ఇంజన్ సర్కార్లంటూ ప్రగాల్భాలు పలుకుతున్న మోదీ సర్కార్ అతని సొంత రాష్ట్రంలోనే పక్కా గృహాలు లేవు పేదలకి నీళ్లందే పరిస్థితి లేదు. ఆయన ఏ రాష్ట్రంలో పరిపాలన ఉందో ఆ రాష్ట్రంలో కనీసం తాగునీరు అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ఈ ప్రధానమంత్రి ఉన్నారని నేను చాలా ముక్కు సూటిగా చెప్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల ద్వారా రైతందానికి నీరు అందించడంతోపాటు ఎక్కడ కూడా రైతు అధైర్య పడకూడదని ఉచిత కరెంటు అందిస్తూ వారికి కావాల్సిన సదుపాయాలు కాలవలు, డ్యాములు, చెరువులు, కుంటలు అన్నిటిని నీళ్లతో సస్యశ్యామలం చేసి రైతన్న కన్నీరు కూడా కార్చకూడదని వారికి అన్ని రకాలుగా ఆదుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా ఎలక్షన్ కమిషన్ను చేతిలో ఉంచుకొని ఈరోజు ఇష్టారాజ్యంగా పుష్కర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారు..కాంగ్రెస్ పార్టీకి విధేయురాలుగా కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ పథకాలు రాజ్యాంగ పరిరక్షణ విలువలతో కూడిన రాజకీయాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైద్దని గొప్పగా నమ్మిన వ్యక్తి మీనాక్షి నటరాజన్, ఆమె నామినేషన్ను ఈరోజు ఎలక్షన్ కమిషన్ అడ్డం పెట్టుకొని తిరస్కరించడం ఇది ప్రజాస్వామ్య విరుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, వీరంశెట్టి సీతారాములు, జవ్వాజీ నాగరాజు, పెద్దపోలు లక్ష్మయ్య, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది

### జాతీయ కిసాన్ మోర్చా జాతీయ కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి

*వైరా టౌన్ జూన్ 10 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రకృతి వ్యవసాయం. మరియు సేంద్రియ సాగును ప్రోత్సహించే దిశగా ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జాతీయ కిసాన్ మోర్చా జాతీయ కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్



ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతు సదస్సు లో కె.వి కే శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారాన్ని పెంపొందించడం, రసాయన రహిత ఆహార ఉత్పత్తి, రైతుల సాగు ఖర్చులను తగ్గించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించారు. కిసాన్ మోర్చా జాతీయ కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను గ్రామీణ స్థాయిలో విస్తరింపజేయాలని, ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం పసల్ బీమా యోజన పథకం సబ్సిడీపై ఎరువులు అందిస్తున్నారని అన్నారు. భూమి ఆరోగ్యమే రైతు భవిష్యత్తు ప్రకృతి వ్యవసాయమే సుస్థిర వ్యవసాయానికి మార్గం అని అన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు రాబట్టాలని రైతులను కోరారు. అనంతరం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరు రమేష్, భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు నరుకుల వెంకటేశ్వర్లు, ఆపతి వెంకట రామారావు, బీజేపీ వైరా పట్టణ అధ్యక్షులు ఎం వెంకటకృష్ణ, రూరల్ అధ్యక్షుడు దోసపాటి కళ్యాణ్, రైతులు రాయపాటి వెంకటేశ్వర్లు, పాటి కళ్యాణ్ రావు, ఉడతనేని విశ్వేశ్వరరావు గొట్టిపోల్ల శ్రీనివాస్, సిరిపురం ప్రసాద్, మాదినేని వెంకటేశ్వర్లు, వైరా కేవికే శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య, పని శ్రీ , సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

### పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు ఐలస్యర్పంచ్ మోతి వీరస్వామి

*కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త*

వర్షాకాలం లో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడు ఐలయ్య రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతే వీరస్వామి అన్నారు. సింగరేణి



మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామ పంచాయతీలో బుధవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు .గ్రామ పంచాయతీ సర్పంచ్ మోతే వీరస్వామి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం ముఖ్యమని గ్రామ అభివృద్ధి మా లక్ష్యం అని పేర్కొన్నారు గ్రామంలో వర్షాకాలం వస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైనజిల్లా కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్మణ్ మనీ పేర్కొన్నారు స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు ప్రభుత్వ అందిస్తున్నటువంటి పథకాలు అన్నీ కూడా ప్రజలకు సవివరంగా తెలియజేయాలని అర్హులైన సామాన్యులకు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ వచ్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ తో పాలవర్గ సభ్యులు అధికారులు అనాధికారులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణతోనే జీవుల మనుగడ సాధ్యం..

*కొణిజర్ల జూన్ 10ప్రభాత వార్త :*

అడవులను సంరక్షించుకుంటేనే భూమ్మీదనున్న సమస్త దీవులకు ఆరోగ్యకరమైన మనుగడ సాధ్యమని అటవీశాఖ సెక్షన్ అధికారి ఉపేంద్రయ్య సూచించారు. ఈ నెల మొదటి పన్నెండు రోజులు పర్యావరణ పరిరక్షణ వారంలో భాగంగా బుధవారం నాడు మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో స్థానిక మండల అభివృద్ధి అధికారులు తో కలిసి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఉపేంద్రయ్య హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా పెరుగుదల ప్రభావం, మానవ ఆవాస, అవసరాలు తో అడవులను విచ్చలవిడిగా నరుకుతూ పర్యావరణానికి హాని తలపెడుతున్నారని, తద్వార్ల జీవావరణంలో ఉన్న అనేక ఆవాసాలు దెబ్బతిని జీవుల మనుగడ ప్రమాదకరంగా మారిందని, దీనితో ఎడారులు ఏర్పడే ప్రమాదం ఉందని.. ఈ మధ్యనే మనకు తెలిసిన సహారా ఎడారిలో నైజర్ అనే ప్రాంతంలో ఆక్సిజన్ అందక 49 మంది మృతి చెందిన దుర్ఘటనను గుర్తుచేసినారు సృష్టిలో కేవలం భూగ్రహం మీద మాత్రమే జీవవరణం ఏర్పడిందని, దీనిని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరు విధిగా పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టి ఆరోగ్యకరమైన జీవుల మనుగడకు ఆవాసానికి పాటుపడాలని కోరినారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పభుత్వం అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:*

ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. కామేపల్లి రైతు వేదిక, కొండాయిగూడెం సొసైటీ కార్యాలయంలో బుధవారం ప్రాథమిక సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. రైతులు తమ భూముల్లో భూసారాన్ని పెంచుకోవాలంటే పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు, రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల్లో ప్రజల సమస్యలు అధికారులు తెలుసుకొని సమస్యలు అక్కడికక్కడ పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెల్లడించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇతర పార్టీల కలబొల్లి మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్ట ర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జి.రవీందర్ ,ఎస్సై పి.శ్రీ కాంత్, ఏవో బి.తారా దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.బావ్ సింగ్, సర్పంచులు అజ్మీర ద్వాలి, బి.అనురాధ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూరి శివయ్య, మాజీ ఎంపీపీ సరిరాం నాయక్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర చిన్న నాయక్, కొర్ర రాములు,



సూదనపు కోటయ్య, భూక్య సీతారాములు, అజ్మీర భాస్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, సర్పంచులు జరపలా రెడ్డి, గుగులోత్ భాష నా యక్, అజ్మీర రవి, సొసైటీ కార్యదర్శులు గాదె నాగయ్య, దొడ్డ ముత్తయ్య, ఏ ఈ ఓ లు బి.జగదీష్, భాస్కర్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా సంక్షేమ పథకాలు అమలు**

**మున్నేరు వరద సమస్యలకు శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం**

**పారిశుద్ధం, పచ్చదనం పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి**

**స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించాలి**

**3.05 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు, సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎఫ్‌సీఐ గోదాం నుంచి బైపాస్ రోడ్డు వరకు రూ.3 కోట్ల 5 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పేద విద్యార్థుల కోసం యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఇంట్లో కూడా అన్ని పనులను ఒకేసారి చేయలేమని, అదే విధంగా ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు కొత్త ఇళ్ల మంజూరుకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. గతంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్నేరు వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ



పనులు చేపట్టామని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షిం చాలని, రోడ్లు, డ్రెయిన్ల నాణ్యతపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే ప్రజల ఆదాయం ఆసుపత్రులకే వెచ్చించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలో ఖమ్మం నగరం లోనూ వేగంగా అభివృద్ధి జరుగుతోందని, రోడ్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణంతో వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మున్నేరు వరదల నేపథ్యంలో రూ.600 కోట్లతో రిటైనింగ్ వాల్ ప్రాజెక్టుకు మంత్రి కృషి చేశారని, పనుల పురోగతిని స్వయంగా పర్య వేక్షి స్తున్నారని తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహాలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా గడిపే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే ప్రాజెక్టు అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నా యని తెలిపారు. నగర సుందరీకరణ, పచ్చదనం పెంపుపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో మెరుగైన రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధం, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో గత రెండున్నర సంవత్సరాలుగా మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంచడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన అందించి ఆదాయ వనరులు కల్పిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి డివిజన్‌లో మొక్కలు నాటేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాలు భేఖాతర్

**ఆదేశాలు పక్కకు పెట్టి అక్రమార్కుడికి అండగా రెవెన్యూ, పోలీస్ అధికారుల తీరుపై బాధితురాలి ఆవేదన...**

**న్యాయం కోసం పోరాటానికి సిద్ధం**

**ఇల్లందు, ప్రభాతవార్త**

ఉదయం లేచింది మొదలు గిరిజనులకు న్యాయం చేస్తామని... గిరిజన చట్టాలను అమలు చేస్తామని వారి అభివృద్ధి మా లక్ష్యం.. వారి సంక్షేమ మా ధ్యేయం అంటూ ప్రసంగాలు ఇచ్చే ప్రభుత్వ అధికారులు ఆ గిరిజన చట్టాలనే గిరిజనేతరులు ఇచ్చే నోట్ల కట్టలతో చుట్టాలుగా మార్చుకొని ఏకంగా ఓ గిరిజన మహిళకే అన్యాయం చేస్తున్నారని కండ్లకు కనిపిస్తుంది. నిబంధనల ప్రకారం అన్ని ఆధారాలు తన వైపు ఉన్నప్పటికీ చివరికి హైకోర్టు, భద్రాచలం మొబైల్ కోర్టు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశించినప్పటికీ ఆ అక్రమార్కుడు ప్రభుత్వాన్ని మోసగిస్తూ రెండు పేర్లతో లబ్ధి పొందుతున్న పచ్చిపాల భద్రయ్యకు పచ్చిగా అండగా ఉన్నారంటే వారు ఎన్ని నోట్ల కట్టలకు అమ్ముడుపోయారనే ఆరోపణలు రాక మానవు. గత కొన్ని ఏళ్ళుగా తన భూమిని తనకు ఇప్పించండి అని కోర్టు ఆదేశాలను అమలు చేసి రక్షణ కల్పించాలని ఓ గిరిజన మహిళ వేడుకుంటున్న ఉదాంతం ఇది...

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలోని సర్వే నంబర్ 548/37/5/4కు సంబంధించిన తన భూమి విషయంలో హైకోర్టు, మొబైల్ కోర్టు, నేషనల్ ఎస్టీ కమిషన్‌తో సహా ఉన్నత న్యాయస్థానాలు, కమిషన్లు జారీ చేసిన ఆదేశాలను రెవెన్యూ, పోలీసు అధికారులు అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని గిరిజన మహిళ బానోతు లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి అక్రమ మార్గాల్లో లబ్ధి పొందుతూ



ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు.

## కోర్టు ఆదేశాలను అమలు చేయని అధికారులు

హైకోర్టు, భద్రాచలం మొబైల్ కోర్టు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలను అమలు చేయడంలో స్థానిక అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల పచ్చిపాల భద్రయ్య తనపై పెత్తనం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ దౌర్జన్యాలు చేస్తున్నాడని బాధితురాలు బానోతు లక్ష్మీ ఆరోపించారు. తన తల్లిదండ్రులైన బానోతు బుజ్జి, ద్వాలు పేరిట ఉన్న భూమిని పసుపు కుంకుమ కింద గిఫ్ట్ డీడ్ రూపంలో రాసిచ్చారన్నారు. ఈ భూమిలో తాను పామాయిల్ తోట, మిర్చి పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పచ్చిపాల భద్రయ్య, అతని కుటుంబ సభ్యులు మా భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యంగా పంటలు, డ్రిప్ పైపులు, హద్దులను ధ్వంసం చేశారని ఆరోపించారు. దీని వల్ల తనకు రూ. లక్షల్లో నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై వివిధ కోర్టులు, కమిషన్లను ఆశ్రయించగా సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ మొబైల్ కోర్టు (భద్రాచలం) 2025 మార్చి 28న శాశ్వత ఇంజక్షన్ ఉత్తర్వులు, పోలీసు ప్రొటెక్షన్ ఆర్డర్‌ను జారీ చేసిందని గుర్తు చేశారు. అదే విధంగా హైకోర్టు, నేషనల్ ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కూడా ఆదేశాలు జారీ చేసినప్పటి క్షేత్రస్థాయిలో అధికారులు ఈ ఆదేశాలను అమలు చేయడంలో నిరక్ష్యంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు. ఆక్రమణకు పాల్పడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న పచ్చిపాల భద్రయ్యకు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎందుకు అండగా ఉంటున్నారని ప్రశ్నించారు.



National Commission for Scheduled Tribes



## గిరిజన హక్కుల ఉల్లంఘన

గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో భూ బదిలీ నిబంధనలు, ఎల్టిఆర్ యక్ట్ పూర్తిగా ఉల్లంగించారని లక్ష్మి ఆరోపించారు. గిరిజనుల భూములు అక్రమణకు గురైతుంటే వాటికి రక్షణ కల్పించే చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డులు చట్టబద్ధంగా ఉండటం వల్లే గిరి వికాస్ పథకం ద్వారా బోరు, మోటారు, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్, డ్రిప్ సౌకర్యాలు, బ్యాంక్ లోన్‌లు మంజూరైనట్లు వివరించారు.

## రెండు పేర్లు రెండు ఆధార్ కార్డు ప్రభుత్వాన్ని మోసం

పచ్చిపాల భద్రయ్య రెండు ఆధార్ కార్డులు, రెండు పేర్లతో (పచ్చిపాల రాములు, పచ్చిపాల భద్రయ్య) ప్రభుత్వాన్ని మోసం చేస్తూ లబ్ధి పొందుతున్నాడని లక్ష్మి ఆరోపించారు. అతను పచ్చిపాల రాములు పేరుతో సింగరేణిలో ఉద్యోగం చేస్తూ, భద్రయ్య పేరుతో భూ ములు కలిగి ఉన్నాడని తెలిపారు. అతనిపై ఇప్పటికే చీటింగ్ కేసు నమోదైనప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోకుండా అతనికి అండగా నిలుస్తున్నారని ఆరోపిం చారు. అధికారుల తీరు చూస్తుంటే అతనితో లోపాయి కారి ఒప్పందం చేస్తుకున్నట్లు అనుమానం వ్యక్తం చేసింది.

## న్యాయం కోసం విజ్ఞప్తి

బానోతు లక్ష్మి తమ భూమికి సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారుల నిరక్ష్యం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చిపాల భద్రయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అతను అక్రమంగా పొందిన లబ్ధిని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేసి, పోలీసు రక్షణ కల్పించాలని, పంట నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకుని నష్టపరిహారం ఇప్పించాలని జిల్లా అధికారులను వేడుకుంటుంది.

# అమ్మో..జూన్..!

**అన్ని వర్గాల ప్రజలకు హడలెత్తించే మాసం..!!**

**పుస్తకాలు..యూనిఫాం..ఇతర సామాగ్రి కొనుగోలుపై కలవరం.**

**అన్నదాతలకు వ్యవసాయ పెట్టుబడుల మోత.**

**పాఠశాలలో ఫీజులు మోత..డొనేషన్ల వాత..**

ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితమే అయినా..ప్రైవేటు పైనే మోజు

ఎండల వేడి తగ్గి వాతావరణం చల్లబడుతుండగా..విద్యార్థుల తల్లిదండ్రులకు..జూన్ ఫీవర్ మొదలైంది..వేసవి సె లవులు మరో ఐదు రోజుల్లో ముగిసి..నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.పిల్లల చదువులు..పంటలసా గు ఖర్చు తలుచుకుంటే..విద్యార్థుల తల్లిదండ్రులు..రైతులకు కంటిమీద కునుకు కరువు అవు తుంది..పాఠశాల ల్లో డొనేషన్లు..యూనిఫామ్..పుస్తకాలు..బ్యాగులు..తదితర ఖర్చులు తడిసి మోపుడు అవుతున్నాయి.

*ఏన్కూరు, జూన్ 10,ప్రభాతవార్త :*

విద్యార్థుల తల్లిదండ్రులు..రైతులకు జూన్ ఫీవర్ మొదలైంది.పెరిగిన ఖర్చులతో విద్యార్థుల తల్లిదండ్రులకు..వ్యవ సాయం సాగు చేసే రైతులకు..గుండెలలో రైళ్లు పరి గెత్తించేందుకు జూన్ మాసం ప్రారంభమైంది.జూన్ అంటే మధ్య తరగతి కుటుంబాలలో గుబులు పుడుతుంది.సాగు చేసే రైతన్నల గుండె దడేల్ మంటుంది.ఏయేడు..కాయేడు పె రుగుతున్న స్కూల్ ఫీజులు..విత్తనాలు..ఎరువుల ధరలతో వారు బెంబే లెత్తిపోతున్నారు.ఈ మాసంలోనే వానాకా లం సీజన్ ప్రారంభం కావడం..పాఠశాలలు పున: ప్రారంభం అవుతుండడంతో ఖర్చు తడిసి మోపడు అవుతుంది.పి ల్లల చదువులు..పంటల సాగు ఖర్చు తలుచుకుంటే..విద్యార్థుల తల్లిదండ్రులు..రైతులకు కంటిమీద కునుకు కరు వు అవుతుంది.వ్యవసాయం సాగు చేసే రైతన్నలు పెట్టు బడుల కోసం..వడ్డీ వ్యాపారుల దగ్గరకు..బ్యాంకుల చు ట్టూ తిరగడం ప్రారంభిస్తే..నెల సరి జీతంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చే సాధారణ జనాలు వారి బడ్జెట్లో ఖర్చులు త గ్గించే పనిలో పడ్డారు.ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు..స్కూల్ ఫీజులు..నోట్ బుక్స్..బస్ చార్జీలు యూనిఫామ్ లు.. స్కూల్ బ్యాగులు..బూట్లు..పుస్తకాలు ఇలా అనేక రకాల ఖర్చుల రూపంలో విద్యార్థుల తల్లి దండ్రులపై అదనపు భారం పడబోతుంది.ఇక రైతులదీ కూడా ఇదే పరిస్థితి..వానాకాలం పనులు ప్రారంభించాల్సి న సమయం కూడా జూన్ మాసమే..సాగుకు అవసరమైన ఎరువులు.. విత్తనాలు వంటి వాటి కోసం డబ్బులు స మకూర్చుకోవాలి.ప్రస్తుతం ఉన్న ఖర్చులకు జూన్ నెలలో వచ్చే జీతానికి ఖర్చులకు పొంతనే ఉండదు..జూన్ అం తా మధ్య తరగతి జీవి చుట్టూ ఆర్థిక ఇబ్బందులు చేరవుతాయి.పెరుగుతున్న ధరలకు కుటుంబ పోషణ..భారమ వుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లల ప్రైవేట్ చదువులు..ఆర్థిక నష్టాలను..కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.కొత్త వి ద్యా సంవత్సరం మొదలైందంటే తల్లిదండ్రులకు తమ పిల్లలను..ఏ స్కూల్లో చేర్పించాలన్న బెంగ పట్టుకుంది.విద్యా వ్యాపారం కావడంతో సగటు జీవి బడ్జెట్ చిన్న భిన్నం అవుతుంది.ఉన్న ఊరిలోనూ..దగ్గర పట్టణములోని మంచి స్కూల్ కోసం వెతుకులాడుతారు.ప్రైవేటు పాఠశాలల ప్రచార జోరుతో..ఎందులో చేర్పించాలో అర్థం కాని పరిస్థితి తల్లిదండ్రులది.ఇదంతా ఒక్క ఎత్తు అయితే డొనేషన్లు..ఫీజుల రూపేనా పిండుకోవడం ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు సర్వసాధారణంగా మారింది.మొదటి విడత ఫీజు చెల్లించి కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మరొక ఖర్చు వెంటాడుతుంది.ఇప్పటికే పుస్తకాలు నోటు పుస్తకాలు..స్కూల్ బ్యాగులు కొనుగోలులో తల్లిదండ్రులు బిజీ అయ్యా రు..ఇవన్నీ పూర్తి అయ్యే సరికి సంవత్సరమంతా రూపాయి..రూపాయి కూడా పెట్టుకున్న దంతా ఖాళీ అయిపో తుంది.మళ్లీ ఇంట్లో నెల సామానుకు అప్పు చేయాల్సిన పరిస్థితి సగటు జీవిది.ప్రైవేటు విద్యారంగంపై..ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఏటా ఫీజులు..ఇతర ఖర్చులు పెరిగిపోతున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని ఉచితం గా ఇస్తున్నా అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్న నాణ్యమైన బోధన లభించేదేమోనన్న అనుమానంతో తల్లిదం డ్రులు ఆ వైపు వెళ్లకుండా అప్పు చేసైనా సరే ప్రైవేట్ విద్య వైపే మొగ్గుచూపుతున్నారు.

**పెరిగిన పుస్తకాల ధరలు..**

ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలకు సంబంధించిన ధరలు..చూస్తే నివ్వర పోవాల్సిందే.గత ఏడాది నర్సరీ..యూకేజీ.. ఎల్కేజీ చదివే పిల్లలకు మూడు వేల రూపాయలకు తగ్గకుండా పుస్తకాలు..నోటి పుస్తకాలు తీసుకున్నారు.గత ఏ డాది కంటే ఈసారి పుస్తకాలు నోటు పుస్తకాలు ధరలు మరింత పెంచి పాఠశాలల్లో అమ్ముతున్నారు.పాఠశాలల యాజమాన్యాలు..పుస్తకాలు..నోటుబుక్కులు..బ్యాగులు..టై..బెల్ట్ లు తమ వద్ద కొనాలనే నిబంధనలు విధిస్తు న్నారని సమాచారం.అయితే తప్పని పరిస్థితుల్లో అధిక ధరలు వెచ్చించి కొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.మా ర్కెట్లో అన్ని వస్తువులు ధరలు పెరగడంతో తల్లిదండ్రులు ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని భారంగానే భావిస్తూ జూన్ అంటేనే భయపడుతున్నారు.

**డొనేషన్ల బాదుడు.**

.విద్యా వ్యాపారంగా మారింది.జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు ముక్కు పిండి వేలకు వేలు డొనేషన్లు వసూలు చేస్తు న్నారు.పాఠశాలకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు లేకున్నా..ఫీజులు డొనేషన్ల వసూళ్లలో మాత్రం ముందుంటున్నా రు.ఎల్ కేజీ నుంచి..పదో తరగతి వరకే ఈపరిస్థితి ఉంటే..ఇంటర్..డిగ్రీ చదువులు కూడా భారమే అవుతున్నాయి.

**రైతులకు పెట్టుబడి సీజన్..**

వానాకాలంను రైతులు పెట్టుబడులు సీజన్ గా భావిస్తారు.మెట్ట పంటలు దుక్కులు సిద్ధం చేయడం..విత్తనాలు కొ నడం..విత్తడానికి కూలి..ఎరువులు తదితర ఖర్చులు జూన్ లో ఉంటాయి.జూన్ మాసంలో ఎప్పుడు వర్షం పడితే అప్పుడే విత్త నాలు నాటేందుకు ముందుగానే అన్నదాత సిద్ధమవుతాడు.అయితే జూన్ మాసంలో అయితే పంట ల సాగుకు అవసరమైన విత్తనాలు..ఎరువులు వంటివి సిద్ధం చేసుకునేందుకు డబ్బులు అవసరం పడుతాయి.వా నాకాలం సీజన్ పెట్టుబడి కోసం రైతులు అప్పు చేయాల్సింది కూడా జూన్ మాసమే..ఒక్కొక్క రైతు జూన్ లో సాగు విస్తీర్ణం బట్టి లక్ష రూపాయలు నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.చదువుకునే పి ల్లలు ఉన్న రైతులకైతే పంటల సాగు పెట్టుబడితో పాటు..అటు పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ఆందోళన కలిగి స్తుంది.

**ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితమే..**

ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్..పాఠ్యపుస్తకాలు.మధ్యాహ్న భోజనం.ఉచితంగా ఇచ్చిన విద్యార్థుల తల్లిదం డ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందన్న భావనతో అటుగానే మొగ్గుచూపుతు న్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన లభిస్తే..అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయుల వారి పిల్లలను ప్రై వేట్ పాఠశాలలు..కళాశాలలకు ఎందుకు పంపుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల ని ప్రభుత్వం ఎంత ప్రచారం చేస్తున్నా..ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదంటున్నారు.తామే చదువు కోక చాకిరి చేస్తున్నామని..కష్టమైన నిష్టూరమైనా పిల్లలను మంచిగా చదివించాలంటూ ప్రైవేట్ పాఠశాలలు వైపు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు.






## సుతారి మేస్త్రి మృతి

## అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజలు

*కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త*

సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి చిత్తలూరి వీరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి బుధవారం మృతి



చెందాడు. గత 30 సంవత్సరాలుగా సింగరేణి మండలం తోపాటు ఖమ్మం ఇతర ప్రాంతాల్లో భవనాల నిర్మాణాలు చేపట్టడంతోపాటు ఎంతోమంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాడు. మండల కేంద్రమైన కారేపల్లి లో సగానికి పైగా ఇళ్ల నిర్మాణాలు వీరయ్య మేస్త్రి పర్యవేక్షణలోని జరిగాయి. గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స పొందుతూ మృతి చెందాడని సమాచారం తెలుసుకున్న అనేకమంది మండల కేంద్రమైన కారేపల్లి లో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతదేహాన్ని స్వగ్రామమైన విశ్వనాథ పల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బి ఆర్ఎస్ నేత

*కారేపల్లి,జూన్ 10: ప్రభాతవార్త*

సింగరేణి మండలం లోరెండు బాధిత కుటుంబాల్లో మృతి చెందిన ఇరువురి భౌతిక కాయాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను వైరా నియోజకవర్గ బి ఆర్ఎస్ నాయకురాలు బానోతు మనీషా లక్షి ్మ బుధవారం పరామర్శించారు .మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి చిత్తులూరి వీరయ్య(48) బుధవారం ఉదయం, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి మోకాళ్ళ బుచ్చి రాములు(50) మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మదన్లాల్ తనయురాలు,బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు మనిషా లక్షి ్మ మృతుల స్వగ్రామాలకు చేరుకుని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్,టిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్,బీఆర్ఎస్ నాయకులు తాత వెంకన్న, లకావత్ రాము,జడల కళ్యాణ్,డొంకేనా రవీందర్,పల్లపాటి ఉపేందర్,రాజేష్, హరీష్,ఖలీల్ ఉల్లా ఖాన్, రవీందర్ రెడ్డి,తాత ఉపేందర్ తదితరులు ఉన్నారు.



## రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం సారి కాదు

**ఎమ్మెల్యే మనుషులం అంటూ అక్రమాలు**

**అక్రమ మట్టితరలింపు నిలుపుదల చేయాలి**

**అధికారుల పై దౌర్జన్యానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి**

*కారేపల్లి జూన్ 10 ప్రభాతవార్త*

మండలంలో అధికార పార్టీ ముసుగులో ఎమ్మెల్యే అనుచరులమంటూ అక్రమ మట్టి తోలకం దందా చేయడమే కాకుండా అడ్డు చెప్పిన అధికారులపై దౌర్జన్యానికి పాల్పడటాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే నరేంద్ర తీవ్రంగా ఖండించారు . కారేపల్లి లో బుధవారం వారు మాట్లాడుతూ గోదాం నిర్మాణం పేరుతోపకృతి ఓనర్లను దెబ్బతీసే పద్ధతిలో ఒకవైపు గుట్టకిందగుంపు గంగాదేవి గుట్ట మట్టిని మరోవైపు కొత్తతండా పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు కొనసాగిస్తున్నారు .కి పాల్పడుతున్న తీరు అధికార పార్టీ అండదండలతో, ఎమ్మెల్యే అనుచరులమంటూ అడ్డు చెప్పిన అధికారుల పై దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందన్నారు. మంగళవారం మండల పరిధిలో కొత్తతండా గ్రామం అక్రమ మట్టి తోలకం పై విచారణకు వెళ్ళిన సింగరేణి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ),జిపిఓ ఇతర అధికారులపై దౌర్జన్యానికి పాల్పడి,కారు తాళాలు లాక్కొని అధికారులను నిర్బంధించిన తీరు అక్రమ దారుల ఆగడాలకు నిదర్శనం అన్నారు .సమాచారం తెలిసిన పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి దౌర్జన్యానికి పాల్పడిన వారి నుండి కారు తాళం ఇప్పించి వెనుతిరిగి రావడం ఎంత వరకు సమంజసం ఉన్నారు.. దౌర్జన్యాన్ని పాల్పడిన వ్యక్తులను, అక్రమ మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గాని స్టేషన్ తీసుకురాలేదు అంటే అక్రమాల వెనకాల అధికార పార్టీ అండదండలు ఉన్నట్లు భావిస్తున్నామన్నారు. తక్షణం మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి రవాణా దంధా ను నిలుపుదల చేయుటకు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వారు తెలిపారు లేనియెడల అక్రమ మట్టి దందా నిలుపుదలపై పర్యావరణం పకృతిని కాపాడుకొనుటకు మండల వ్యాప్తంగా ప్రజలని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్త తండాలో రెవిన్యూ అధికారులపై దౌర్జన్యం పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, వడ్డే అజయ్ బాబు, బానోత్ బన్సీలాల్, కేసగాని ఉపేందర్, అజ్మీర శోభన్, సీతారాములు, రామ్మూర్తి, సైదులు, మల్లయ్య పాల్గొన్నారు

